www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 306 గురువారం, జూలై 17, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించాలి..

● మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి ● పలు వివరణలతో సమగ్ర లేఖ.. చట్టానికి డిమాండ్ ● పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో రాజకీయ ప్రాధాన్యత



న్యూఢిల్లీ, జులై 16: జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హెూదా పునరుద్ధరణే అవుతుందని వివరిం చారు. 21 నుంచి ఆరంభమ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో

మిగతా2లో...



## తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్



●ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం ●సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

న్యూఢిల్లీ, జులై 16: తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామా నాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదా వరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా

మిగతా2లో...



2లో

## చైనా పర్యటనకు ప్రధాని మోడీ!

## టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

☛కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన ☛కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు ☛బిఆర్ఎస్‌కు అనుబంధంగా కార్మిక సంఘం



హైదరాబాద్,జూలై16: బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ

మిగతా2లో...



## పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

- మరో 24 మంది మృతి

లాహెూర్, జులై 16: పాకిస్థాన్‌లో భారీ వర్షాలతోపాటు వరదలు ముంచెత్తుతున్నాయి. వర్షాల సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో పంజాబ్ ప్రావిన్స్‌లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మృతుల సంఖ్య ఇప్పటికి 140 కు పెరిగింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా లాహెూర్, పంజాబ్ లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని,

మిగతా2లో...



2లో

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

## ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం



హైదరాబాద్,జూలై16: తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని

మిగతా2లో...



## కాళేశ్వరంలో అవినీతి జలగలు

☛ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు ☛అవినీతిపై దృష్టి సారించిన ఇడి

హైదరాబాద్,జూలై16: కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోం ది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయట పడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగ మింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగే షన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం,

మిగతా2లో...



## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

☛కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత

☛పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి

☛ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి,జూలై16: మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న

మిగతా2లో...

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం భట్టి



2లో

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్దేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరపున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు- అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్ధేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏ-కై-క లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.

# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్ద మనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూని ఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగిం చాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు- చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్‌ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్,జూలై16: భవిష్యత్ లో ఏర్పడే విద్యుత్ డిమాండ్ ను అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీడీసీఎల్ లో విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభి వృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు అత్యంత నాణ్యమైన కరెంట్ ను రెప్పపాటు కాలంకూడా అంతరాయం లేకుండా ప్రజలకు అందిస్తున్నాం అని చెప్పారు. గత ఏడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికం అని అన్నారు.గత ఏడాది మార్చి 8న 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఏర్పడిన ప్పటికీ రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 2024 నుంచి 9.8 శాతం చొప్పున పెరుగుతోందని.. 2034 నాటికి ఇది 33,773 మెగావాట్లకు చేరు కునే అవకాశం ఉందని కేంద్ర సంస్థలు విశ్లేషించినట్టు తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కొరత నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 12.5 మిలియన్ యూనిట్ల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 16 మిలియన్ యూనిట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెన్యూవబుల్ ఎనర్జీపై పూర్తిగా దృష్టి సారించాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷-లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు-బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు- ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది.

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు.గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.శ్రీనగర్‌లో కూడా మోడీ ఇదేచెప్పారని, పార్లమెంట్‌లో చెప్పినట్లుగానే ఈ హామీ నిలబెట్టుకుంటామని కేంద్రం చివరికి సుప్రీంకోర్టుకు కూడా తెలియచేసుకుందని ఇరువురు నేతలు తెలిపారు. సాధ్యమైనంత వరకూ తొందరల్లోనే పునరుద్ధరణ జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ ప్రాంతీయుల హక్కులు వారి భూములు, గుర్తింపు, వారి సాంస్కృతిక విశిష్టతల పరిరక్షణకు ప్రత్యేకించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవల్సి ఉంది. ఇది ఈ యుటిని రాజ్యాంగపు ఆరో షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ నేతల లేఖ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఖర్గే, రాహుల్ ప్రధానికి తెలియచేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన స్పందించారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోడీ!



న్యూఢిల్లీ,జులై 16: ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో చైనాకు వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) సదస్సులో భారతదేశం తరపున ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం ఉంది. రష్యా అధినేత పుతిన్ ఇతర ప్రముఖ నేతలు హాజరయ్యే సమ్మిట్‌లో భారత ప్రధాని ప్రాతినిధ్యం కీలక పరిణామం కానుంది. 2019 తరువాత మోడీ చైనాకు వెళ్లడం ఇదే తొలిసారి అవుతుంది. 20 దేశాల నేతలు పాల్గొనే సదస్సు నేపథ్యంలోనే భారత్ చైనా ద్వైపాక్షిక సంబంధాల విషయం కూడా ప్రస్తావనకు వచ్చే వీలుంది.గల్వాన్ లోయ వివాదం ఇప్పుడు దలైలామా ఉదంతం ఇతర విషయాల దశలో ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లడం కీలక పరిణామమే కానుంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల మోతల దశలో షాంఘై సదస్సు కీలక అంతర్జాతీయ స్థాయి సమ్మేళనం అవుతుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి ఆసియాలో పరస్పర సహకారం దిశలో చైనా బీ భారత్‌లు ముందుకు సాగేందుకు కూడా ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందని భారత దౌత్యవర్గాలు విశ్లేషించాయి. చైనా పర్యటనకు ముందు ప్రధాని మోడీ జపాన్‌లో పర్యటిస్తారు. ఆగస్టులోనే ఈ పర్యటన ఉంది. ఆసియా దౌత్య రంగంలో ప్రధాని మోడీ చైనా జపాన్ పర్యటన పట్ల అంతర్జాతీయ ఆసక్తి ఏర్పడింది.

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం వరకు ఇవి కొనసాగుతాయని అధికారులు చెప్పారు. లాహోర్‌లో పిడుగు పడి ఇళ్ల పైకప్పులు కూలిన మూడు సంఘటనల్లో 12 మంది చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. థోకర్ నియాజ్ బెయిగ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది.ఫైసలాబాద్‌లో ముగ్గురు, పాక్‌పట్టమ్‌లో ఒకామె, ఇద్దరు పిల్లలు చనిపోయారు. షేక్‌పుర, భక్కర్, బాహవలినగర్, షక్కోట్‌ల్లో ఒక్కొక్కరు వంతున ఒకారోలో ఇద్దరు ఇళ్లు కూలి చనిపోయారు. మంగళవారం నేషనల్ డైసాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) వర్షాల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసింది. జూన్ 26 నుంచి ఈ సంఘటనల్లో 116 మంది చనిపోయారని తెలిపింది. పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం నవాజ్ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

**● పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి**



హైదరాబాద్,జూలై16: ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ అన్నారు. మహాత్మా ఫూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.

# దసరా నాటికి ఉప్పల్-నారపల్లి కారిడార్ పనులు పూర్తి : మంత్రి కోమటిరెడ్డి




పీర్జాదిగూడ, జూలై 16 : వరంగల్ జాతీయ రహదారిలోని చౌరస్తా నుంచి నారపల్లి వరకు జరుగుతున్న ఆరు లైన్ల కారిడార్ రోడ్డు పనులను పూర్తిచేసి ప్రజలకు దసరా నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పీర్జాదిగూడలో జరుగుతున్న కారిడార్ రోడ్డు పనులను మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారిడార్ పనులు ప్రారంభించి 8 సంవత్సరాలు గడుస్తుందని, ఫ్లైఓవర్ పనుల్లో ఆర్థిక ఇతర కారణాలతో జాప్యం జరిగిందన్నారు. ఏదేమైనా మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయడం జరిగిందన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కారిడార్ పనుల జాప్యంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నగరంలోని పీవీ ఎక్స్ ప్రెస్ హైవే తర్వాత 8 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఆరులైన్ల ఉప్పల్ నారపల్లి ఫ్లైఓవర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, బీర్ల ఐలయ్య, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు బట్టి తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు



మంచిర్యాల అర్బన్ : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో నిర్వహిస్తున్న కల్లు బట్టి తయారీ కేంద్రం పై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం ఆకస్మికంగా దాడులు చేశారు. తయారీ కేంద్రంలో లభించిన తెల్లకల్లు శాంపిల్లను సేకరించారు. బాటిళ్లకు నిబంధనల ప్రకారం సీల్ వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్సు సీఐ సమ్మయ్య మాట్లాడుతూ కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో జరిగిన కల్తీ కల్లు ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. సేకరించిన తెల్ల కల్లు బాటిళ్లను సీజ్ చేసి నిజామాబాద్‌లోని కెమికల్ ల్యాబ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. అక్కడి నుంచి వచ్చే రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎక్సైజ్ సిబ్బంది సాగర్, రమేశ్, కవిత పాల్గొన్నారు

# జాగ్రత్త పడండి.. రేవంత్ సర్కార్‌కు కవిత సూచన



హైదరాబాద్, జులై 16: తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ సవరణ చేయాలి..!సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారుజాగ్రత్త పడాలి..!గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ గారు ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్‌కావాలంటేసబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యేతోనే మక్తల్ నియోకవర్గం అభివృద్ధి : బీఆర్ఎస్ నాయకులు



మక్తల్ : మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టం రాంమోహన్ రెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ నాయకులుఅన్నారు. బుధవారం బీఆర్ఎస్ మక్తల్ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, నాయకులు గాల్ రెడ్డి, ఉజ్జల్లి రవికుమార్, మామిళ్ళ అమ్రేష్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కొందరు మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రిజర్వాయర్ , నీళ్లపై, చెరువులపై అవగాహన లేని నాయకులు చిట్టంను విమర్శించడం శోచనీయమని అన్నారు. గడిచిన 18 సంవత్సరాలలో చిట్టెం రామ్మోహన్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గడపను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. మంత్రి శ్రీహరి మెప్పు పొందేందుకు మాజీ ఎమ్మెల్యేను విమర్శిస్తే నియోజకవర్గంలో హైప్ పెరుగుతుందనే ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని విమర్శించారు.గతంలో చిట్టెం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి 150 పడకల ఆసుపత్రి, కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్లను తీసుకువచ్చారని వివరించారు. చెరువులు నింపామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు తమతో కలిసి ప్రాజెక్టుల పరిధిలోని చెరువుల వద్దకు వస్తే వాస్తావాలు తెలుస్తాయని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ గౌడ్, నాయకులు అన్వర్ హుస్సేన్,జుట్ల శంకర్, కురవ వినోద్, మన్నన్,సురేష్ ,హనుమంతు,తిమ్మప్ప, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# పాలనను గాలికొదిలి విమర్శలతోనే కాలం వెల్లదీస్తున్న రేవంత్ రెడ్డి : మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నల్లగొండ, జూలై 16 : సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాలికి వదిలి, విమర్శలతోనే కాలం వెల్లదీస్తున్నడని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టి 19 నెలలైనా చేసింది శూన్యం అన్నారు. బీఆర్ఎస్, కేసీఆర్, ఆయన కుటుంబంపై విమర్శలతోనే కాలం వెళ్లదీస్తున్నట్లు తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం నల్లగొండకు వస్తే ఏం ఇచ్చి పోతాడో, ఎంత అభివృద్ధి చేస్తాడో అని ప్రజలు ఎదురుచూస్తే, పనికిమాలిన మాటలతో సీఎం స్థానాన్ని దిగజార్చుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై సభలో తిట్ల పురాణం ఎత్తుకున్నట్లు తెలిపారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6.47 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, మీరు ఐదు లక్షలకే ఇంత గొప్పలు చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇక బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ పేరుతో రేవంత్‌రెడ్డి కొత్త నాటకానికి తెరలేపాడని ఆయన విమర్శించారు.ధాన్యం దిగుబడి పెరిగింది నిజం కాదా? అది చేసింది బీఆర్ఎస్ పార్టీ కాదా?నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం తుంగతుర్తిలో రేషన్ కార్డులు ఇవ్వడానికి సభ పెట్టాడా ? లేదంటే జగదీశ్ రెడ్డిని, బీఆర్ఎస్ పార్టీని తిట్టడానికి సభ పెట్టాడా అనే విషయాన్ని తెలపాలన్నారు. జగదీశ్ రెడ్డిని మూడు నాలుగు ఫీట్లు అనడం కాదు ఆయన చేసిన అభివృద్ధి ఎంతో, మీ నాయకులు ఆరు ఫీట్లు ఉండి చేసిన అభివృద్ధి ఎంతో ఇక్కడి ప్రజలకు తెలుసన్నారు. కాళేశ్వరం ద్వారా నీళ్లు ఇవ్వకుండా రైతుల కడుపులు మాడ్చి గోదావరి నీళు మొత్తం సముద్రంలోకి వదులుతున్నరని దుయ్యబట్టారు. 2014 ముందు రాష్ట్రంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తే, 2014 తర్వాత 3 కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగింది నిజం కాదా? అది చేసింది బీఆర్ఎస్ పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రాకు నీళ్లు తీసుకెళ్తుంటే, ఇంకా ఎడమ కాల్వకు, ఏఎంఆర్‌పీకి నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి జవాబు చెప్పాలన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.సాగర్ ఎడమ కాల్వకు వెంటనే నీళ్లు విడుదల చేయాలిమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు పద్ధతిగా మాట్లాడాలే తప్పా పద్ధతి తప్పి మాట్లాడి ప్రజల ముందు పరువు తీసుకోవద్దని హితవు పలికారు. కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపించి సీతారామ ప్రాజెక్ట్‌కు నీళ్లు ఇస్తే వాటిని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సద్వినియోగం చేసుకుంటు న్నారన్నారు. కానీ నల్లగొండలో మాత్రం ఎడమ కాల్వకు నీళ్లు ఇవ్వాలనే సోయి ఇక్కడి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎందుకు లేదని ప్రశ్నించారు. జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అబద్ధాలు పదేపదే చెప్పి వాటిని నిజాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు చూస్తే మాత్రం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ 19 నెలల పాలనలో గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. వెంటనే గ్రామాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్, రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు, శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, రావుల శ్రీనివాసరెడ్డి, ఐతగోని యాదయ్య,లబొమ్మరబోయిననాగార్జున,నారబోయినభిక్షం పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలి : బీఆర్ఎస్ నేత తోట కమలాకర్ రెడ్డి




మిరుదొడ్డి, జూలై 16 : విద్యార్థులు విద్యను కష్టమనకుండా ఇష్టంతో అభ్యసించి భవిష్య త్తును బంగారుమయం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ జిల్లా అధ్యక్షుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. 2024-2025 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన శృతికి రూ. 10వేలు, శ్రీ నిత్యకు రూ. 7500, మనీషాకు రూ. 7500, స్వాతికి రూ. 5 వేలు చొప్పున బుధవారం మిరుదొడ్డి జడ్పీ పాఠశాలలో ప్రోత్సాహక నగదు బహుతులు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ జిల్లా అధ్యక్షుడు తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోనులు, టీవీలు పక్కన పెట్టి భవిష్యత్తుకు ఒక్క లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శి ఐలయ్య, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం, కిష్టయ్య, రమేశ్, కుమార్, రాజు ఎల్లం ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సింగ్




హైదరాబాద్, జులై 16: భూ వివాదం నేపథ్యంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సింగ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీసీఎస్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు. ఖాజాగుడాలోని సర్వే నెంబర్ 19 లోని 10. 32 గుంటల భూమికి తాము యజమానులమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సింగ్, ఆయన భార్య హర్వీందర్ సింగ్ స్పష్టం చేశారు. ఆ క్రమంలో సదరు స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఐ టవర్ నిర్మాణ సంస్థతో ఆర్పీ సింగ్ ఒప్పందం చేసుకున్నారు.అందులో 3 ఎకరాల 24 గంటల భూమి గిఫ్ట్ డీడ్‌గా ఉన్నట్లు ఐ టవర్ నిర్మాణ సంస్థ గుర్తించింది. ఇదే విషయాన్ని ఆర్పీ సింగ్ దంపతుల దృష్టికి ఐ టవర్ నిర్మాణ సంస్థ తీసుకు వెళ్లింది. దీంతో తన కుమార్తె అమెరికాలో ఉందని వారు పేర్కొంటూ.. ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఐ టవర్ నిర్మాణ సంస్థకు, ఆర్పీ సింగ్‌కు మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ విషయాన్ని దాచి పెట్టి సదరు స్థలాన్ని డెవలప్‌మెంట్‌కు ఇచ్చారంటూ ఆర్పీ సింగ్‌పై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఐ టవర్ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. దీంతో సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే లోన్ కోసం ఐ టవర్ నిర్మాణ సంస్థ బ్యాంకు వెళ్లడంతో ఈ విషయం బహిర్గమైంది.దాంతో గిఫ్ట్ డీడ్ వ్యవహారాన్ని ఆర్పీ సింగ్‌ని సంస్థ యాజమాన్యం నిలదీసి.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇక కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కావడంతో అందులోని ఫ్లాట్లను ఇప్పటికే పలువురు కస్టమర్లు కొనుగోలు చేశారు. బ్యాంక్ లోన్ రాకపోవడం, అలాగే కమర్షియల్ కాంప్లెక్స్ పూర్తి కాకపోవడంతో దాదాపు 700 మంది కొనుగోలు దారులు బాధితులుగా మారారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా



మరికల్ : తెలంగాణలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా డిమాండ్ చేశారు. మరికల్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన యూనియన్ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హార్టిజన్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగు లుగా అన్ని అర్హతలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి హార్టిజన్ ఉద్యోగులకు రావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని,క్షేత్రస్థాయిలో కిందిస్థాయి ఉద్యోగుల నియామకాలను చేపట్టాలని, కారుణ్య నియామకాలను వెంటనే నియమించాలని పేర్కొన్నారు. అనారోగ్యం బారిన ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేసి పదవి విరమణ పొందే విధంగా అవకాశం కల్పించాలన్నారు. హార్టిజన్ ఉద్యోగులకు ఈపీఎస్ జీపీఎస్ వర్తింపచేయాలన్నారు. అంతకుముందు మరికల్ మండల కేంద్రంలో యూనియన్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోవిందరాజు, డివిజన్ కార్యదర్శి మొగులప్ప, రఘు, రవీంద్ర చారి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, ఆనంద్ కుమార్, శ్రీధర్,పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి సాగునీళ్ళు ఇవ్వాలి



గజ్వేల్, జూలై 16 : రైతులకు వానాకాలం పంట కోసం మల్లన్న సాగర్ జలాలను కొడకండ్ల వద్ద కూడవెల్లి వాగులోకి వదిలి రైతుల పంట పొలాలకు నీళ్ళు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ మండలం కొడకండ్లలోని కొండపోచమ్మ కెనాల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు మల్లన్న సాగర్ ద్వారా నీళ్లను వదిలి పంట సమయానికి నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చేస్తే రేవంత్ ప్రభుత్వం రైతుల మీద కక్ష్య సాధింపు చర్యగా నీళ్లు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. మూడు రోజుల్లో నీళ్లను వదలకుంటే మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులు వరి నాట్లు వేసుకునేందుకు నీళ్లు లేక వర్షాల కోసం మొగులుకు ముఖం పెట్టి చూస్తున్నారని, ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల కనీసం కనికరం కూడా లేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ రైతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టుల్లోకి నీటిని ఎత్తిపోసి కాలువల ద్వారా సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. కూడవెల్లి హల్ది వాగులకు తక్షణమే సాగు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాయకులు పందరి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకు బిగ్ షాక్

**కొవ్వూరు, జులై 16:** టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో ఎమ్మెల్యేపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ధర్మాసనం ఊహించని షాక్ ఇచ్చింది. ఆయనపై లోని 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలి అని స్పష్టం చేసింది.ఏడు ఏళ్ల లోపు శిక్ష..!పిటిషనర్ పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అన్ని ఏడు ఏళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లు అని నల్లపురెడ్డి తరపు న్యాయవాది మనోహర్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సెక్షన్లు కూడా ఆయనకు వర్తించవు అని చెప్పారు. ప్రసన్న కుమార్ రెడ్డి తొలిరోజు ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి మళ్ళీ రెండవ రోజు కూడా పునరుద్ఘాటించారు అని ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం.. పోలీసులు పెట్టిన సెక్షన్లు అన్ని ఏడేళ్లు లోపు శిక్ష పడేవి కావడంతో ప్రసన్నకుమార్ రెడ్డి ను లోని 35(3) ప్రకారం పిలిచి విచారించాలని ఆదేశాలు ఇచ్చింది.




# రప్పా రప్పా అంటూ జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్

**ఆంధ్రప్రదేశ్, జులై 16:** ఈరోజు పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఈరోజు హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పాయకరావుపేటలో చేనేత సహకార సంఘాన్ని పరిశీలించిన మంత్రి.. మీడియాతో మాట్లాడారు. జమదాని చీర్లకు గుర్తింపు తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు . చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పాయకరావుపేట పట్టణంలో జమాదాని చీరలు నేయడం శుభపరిణామని.. చేనత కార్మికులకు చేయూతను ఇస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను సంభందించిన మంత్రి దృష్టికి తీసుకొని వెళతామన్నారు.జగన్ రెడ్డిది నీచ చరిత్ర.వైసీపీ అధినేత, మాజీ జగన్‌పై అనిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని అన్నారు. 50 వేల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే



ప్రశాంతిరెడ్డిని వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న కుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టా యని.. కానీ జగన్ కు ఆ వ్యాఖ్యలు తప్పుల్లా కనిపించడం లేదని ఫైరయ్యారు. ప్రసన్నకుమార్ రెడ్డి.. జగన్ దగ్గరే నేర్చుకున్నారని చురకలు అంటించారు.రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు. రౌడీషీటర్లను, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగట్టుకోని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శి స్తున్నారని సెటైర్లు వేశారు. జగన్ ఒకసారి తలకాయ, మరోసారి మామాడికాయ తొక్కించారని చురకలు అంటించారు. జగన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలని హితవు పలికారు. ఒక ప్రజాప్రతినిధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అవన్నీ జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య: ధూళిపాళ్ల నరేంద్ర



**గుంటూరు, జులై 16:** రాష్ట్రంలో ఐదేళ్ల అరాచకానికి జగన్ మోహన్ రెడ్డే సూత్రధారి అని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు .మీడియాతో మాట్లాడుతూ.. పొన్నూరు లాంటి ప్రశాంత పల్లెల్లో రక్తపు కత్తులు తిప్పింది వైసీపీ అంటూ మండిపడ్డారు. గుంటూరు దళిత విద్యార్థిని రమ్యను పట్టపగలు హత్య చేసినప్పుడు అంబటి బ్రదర్స్ నోళ్ళు తెరవలేదని గుర్తుచేశారు. తాడేపల్లి ప్యాలెస్‌కు కూతవేటు దూరంలో దళిత మహిళ మీద సామూహిక అత్యాచారం జరిగితే జగన్ చలించలేదని ఫైర్ అయ్యారు. టీడీపీ దళిత నేత బండ్లమూడి బాబురావు మీద అత్యంత కిరాతకంగా దాడికి పాల్పడితే వైసీపీ దళిత సంఘాలు కినుకువహించాయన్నారు ధూళిపాళ్ల.మాపై బురదజల్లేందుకు యత్నం..రేషన్ మాఫియా పొన్నూరు దళితుడు బర్నాబాస్‌ను అత్యంత దారుణంగా హత్య చేస్తే బాధిత కుటుంబం తరపున తాము పోరాటం చేస్తే వైసీపీ ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత కక్షలు, వ్యక్తుల మధ్య ఘర్షణను దాడిగా చిత్రీకరించి తమ మీద బురదజల్లాలనే ప్రయత్నం రోజు వారీగా చేస్తున్నారన్నారు. హత్యా రాజకీయాలు, ఫ్యాక్షన్ రాజకీయాలు జగన్ మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అంటూ దుయ్యబట్టారు. తన నైజాన్ని పార్టీ శ్రేణులందరికీ అలవాటు చేశాడు జగన్ అని మండిపడ్డారు. వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయ క్లర్క్ రాసిన ఉత్తరాలు చదవటం ఆ పార్టీ నాయకుల వంతని, గంట గంటకు బులిటెన్లు చేయటం వైసీపీ మీడియా తంతు అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆ బంధాన్ని చెరచలేవు..'నా ప్రాంతానికి, నా ప్రజలకు నా జీవిత ప్రయాణం తెరిచిన పుస్తకం. వాస్తవాలు, కథనాలు, కథలు అన్నీ మా ప్రజలకు పూర్తి అవగాహన ఉంది. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు. నా కుటుంబ రాజకీయ ప్రస్థానానికి ఈ ప్రాంతానికి ఉన్న అనుబంధాన్ని చెరచలేవు. ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్యంలో ఆరు సార్లు శాసన సభ్యునిగా గెలిపించారు ఇక్కడి ప్రజలు' అని ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**తిరుమల :** తిరుమలశ్రీవారి ఆలయంలో బుధవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం బంగారు వాకిలి ఎదుట ఉన్న ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో కూడిన మలయప్ప స్వామి విగ్రహాలను గరుత్మంతునికి అభిముఖంగా తీసుకువచ్చి , మరో పీఠంపై స్వామివారి సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులను దక్షిణాభిముఖంగా కూర్చుండబెట్టారు అనంతరం ఆనంద నిలయంలోని మూల విరాట్టుకు, బంగారు వాకిలి వద్ద ఆస్థానంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. అనంతరంపెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో, ఇతర ఉన్నతాధికారులు నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన



రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామి వారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు.శ్రీవారి ఆలయ ప్రధాన అర్చ కులు తలకు శ్రీవారి పాద వస్త్రంతో ' పరివట్టం' ధరించి స్వామి వారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి ' నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు పెద్ద జీయర్, చిన్న జీయర్‌కు, టీటీడీ తరఫున ఈవోకు 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. 'రూపాయి' హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యా దలు అనంతరం తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆస్థానం ముగిసిందని అర్చకులు తెలిపారు.

# రాజానాలను తలదన్నేలా జగన్ నటన నక్కా ఆనంద సెటైర్



**అమరావతి, జులై 16:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు. మీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మానభంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటారా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా.. కోర్టుకు వెళ్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామకృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం మరిచారా అంటూ మండిపడ్డారు. వైసీపీ డ్రామా కంపెనీ..అప్పులు చేసింది చాలక.. ఇంకా విమర్శలు చేస్తున్నావా అంటూ చివాట్లు పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టుకుంటే మంచిదంటూ కామెంట్స్ చేశారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు ఛీకొట్టినా.. ఇంకా సిగ్గు లేకుండా కామెంట్లు చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అవసాన దశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతోనే వైసీపీ అనే డ్రామా కంపెనీని జగన్ నడుపుతున్నారన్నారు. పోలీసుల మనో భావాలు దెబ్బతీసేలా జగన్ నిరంతరం మాట్లాడుతున్నారని.. ఓ డీఐజీని మాఫియా డాన్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చీటికి మాటికి ప్రెస్‌మీట్లు పెట్టిన పోలీస్ అధికా రుల సంఘం ప్రతినిధులు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పోలీ సులను జగన్ దూషిస్తుంటే.. పోలీస్ అధికారుల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడో 25వ ర్యాంక్‌లో ఉన్న అధికారిని డీజీపీని చేసి.. జగన్ తన పబ్బం గడుపు కున్నారని విరుచుకుపడ్డారు. పోలీసులను జగన్ తన రాజకీయ కక్షలకు వాడుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకుంటే పోలీసులకు కారాగార వాసం దక్కిందని... పీఎస్సార్ ఆంజనే యులు వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తుచేశారు.వారంతా సైకో బ్యాచే..లోకేష్ సభలను.. పాదయాత్రను అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. మాట్లాడే మైక్ లాక్కున్నారని.. నించున్న స్టూల్ గుంజేశారని అప్పటి సంఘటనలు గుర్తు చేశారు టీడీపీ నేత. చంద్రబాబు ఇంటి గేటును తాళ్లతో కట్టి బయటకు రాకుండా చేసిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. నా బీసీలు.. నా ఎస్సీలని జగన్ అన్నారని.. వారెవరూ జగన్‌కు ఓటేయలేదన్నారు. బీసీలను బానిసలుగా.. ఎస్సీలను అంటరానివారిగా చూశారని వ్యాఖ్యలు చేశారు. బడుగులపై జగన్ హయాంలో దమనకాండ జరిగిందని తెలిపారు. సొంత సామాజిక వర్గం అయితే గుమ్మం లోపలికి.. వేరే వాళ్లు అయితే తన ముందు చెప్పులు కూడా వేసుకోకూడదన్నట్టు జగన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. దొంగ కేసులు ఎలా పెట్టించాలో.. జగన్‌కు తెలిసినంతగా ఎవరికైనా తెలుసా అని నిలదీవారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేయించి.. చితకబాదించారని.. ఎంపీని నాలుగున్నరేళ్లు నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జగన్ సభలకు వచ్చేది జనం కాదని.. సైకో బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు కూడా సిద్ధం సిద్ధం అని సభలకు జనాన్ని తెచ్చారని.. ఆ సభలకు వచ్చిన వారు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధమని చెప్పారని.. అదే రుజువు అయిందని టీడీపీ నేత చెప్పారు.అదే జగన్ అజెండా..కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధరలు వస్తున్నాయంటూ చెప్పడం మరో బూటకపు మాట అంటూ కొట్టిపారేశారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధర ఉంటే.. తమ దగ్గరున్న మామిడి పంటను కొనుగోలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు లేఖ రాస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటే.. జగన్ ఇన్ని పర్యటనలు చేయగలరా అని నిలదీశారు. 'జగన్ హయాంలో మమ్మల్ని రోడ్డెక్కనిచ్చారా..? పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండానే అడ్డుకున్నారు. చంద్రబాబు మొదలుకుని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని, ధూళిపాళ్ల నరేంద్ర వంటి వారిని చాలా మందిని అరెస్ట్ చేయించారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పబ్జీ ఆడుకున్నారని.. ఇప్పుడు కూడా ఆ పని చేస్తే.. జగన్‌కున్న ఫ్రస్టేషన్ తగ్గుతుందంటూ సెటైర్ విసిరారు. బెట్టింగ్ మాఫియాను, బ్లేడ్ బ్యాచ్‌ను పరామర్శించేందుకు వెళ్తున్నారని.. జగన్ దొంగ పరామర్శ యాత్రలను ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే జగన్ అజెండా అంటూ వ్యాఖ్యలు చేశారు. అమర్ రాజా బ్యాటరీ, లులు గ్రూప్, కాగ్నిజెంట్ కంపెనీలే కాదు.. చివరకు డ్రాయర్ల కంపెనీని కూడా జగన్ తరిమేశారంటూ ఫైర్ అయ్యారు. జగన్ పనికి మాలిన వాడని... ప్రజా జీవితానికి పనికి రాడని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చారని నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు.

# పోలీసులకు సవాల్ విసిరిన దొంగలు ఏకకాలంలోనే

**శ్రీ సత్య సాయి జిల్లా, జులై 16:** జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. భారీ ఎత్తున చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు దొంగలు. పుట్టపర్తి సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్టాఫ్ క్వార్టర్స్‌లో భారీ చోరీ జరిగింది. గత రాత్రి ఏకకాలంలో ఆస్పత్రి స్టాఫ్ క్వార్టర్స్‌లో దాదాపు పది ఇళ్లలో దుంగులు చోరీకి తెగబడ్డారు. మూడు బ్లాక్లుల్లో 10 నివాసాల్లో చోరీ చేసిన దొంగలు భారీ ఎత్తున నగదు, బంగారు నగలను అపహరించారు. రాత్రి ఆస్పత్రి స్టాఫ్ విధుల్లో ఉన్నారు. ఉదయం వచ్చి చూడగా తమ ఇళ్లల్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరు కున్న పోలీసులు ప్రతీ ఇంట్లో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.అయితే ఒకేసారి 10 ఇండ్లలో చోరీ జరగడంతో ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అవాక్కైన పరిస్థితి. మరోవైపు దుండగులు చోరీ చేసిన ప్రదేశంలో కలెక్టర్ బంగ్లా కూడా ఉండడం విశేషం. నిరంతరం సెక్యూరిటీ ఉన్న ప్రాంతంలో చోరీ జరగడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ చోరీ లపై పోలీసులు కేసు నమోదు చేసి అక్కడి సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అతి త్వరలోనే దుండగులను పట్టుకుని తీరుతామని పోలీసులు చెబుతున్నారు. ఇంత భారీగా దొంగతనం జరగడం పట్ల స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే దొంగలను పట్టుకోవాల్సిందిగా పోలీసులను కోరుతున్నారు.



# అసలు, సిసలు సైకో పార్టీ వైసీపీ కోటంరెడ్డి ఫైర్



**నెల్లూరు, జులై 16:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపె నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సమావేశంలో ప్రజల సమస్యలపై కాకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీడీపీ సైకోల పార్టీ కాదని.. వైసీపీ సైకో పార్టీ అని గుర్తించే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. అంతే కాకుండా ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డిని జగన్ ప్రశంసించడం కూడా ఆశ్చర్యకరమే అంటూ ఎద్దేవా చేశారు. జగన్ మాటలు వినడానికే కంపరంగా ఉన్నాయంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోస్ట్ చేశారు.కోటంరెడ్డి ట్విట్టర్ పోస్ట్..'వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి విలేకరుల సమావేశం అంటే ప్రజా సమస్యలు ప్రస్తావిస్తారని, రాష్ట్రానికి మేలు చేసేవి చేస్తారని భావించా. కానీ అబద్ధాలతో కూడిన మాటలు ఆశ్చర్యం వేసింది. ఆంధ్రప్రదేశ్ ఆటవిక రాజ్యంగా తయారైందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి అన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌ను ఆటవిక రాజ్యం చేసింది జగన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తుంది చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీని సైకోల పార్టీగా జగన్ రెడ్డి అన్నారు. కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అసలు, సిసలు సైకో పార్టీగా వైసీపీని గుర్తించి 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా బుద్ధి రాలేదు. అత్యంత ఆశ్చర్యకరం జగన్ రెడ్డి అబద్దాలకు సైకో చర్యలకు పరాకాష్ట ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డిని మచ్చలేని అధికారిగా జగన్ ప్రశంసించడం. ధనుంజయరెడ్డి లాంటి మంచి అధికారిని కూడా వేధిస్తున్నారన్న జగన్ మాటలు వినడానికే కంపరంగా ఉంది. అయ్యా జగన్ రెడ్డి నీకు ధనుంజయ్ రెడ్డి మీద అంత ప్రేమ ఉంటే, ధనుంజయ్ రెడ్డి ఏ తప్పు చేయలేదు, తప్పు చేస్తే కేసు నమోదు చేయమని సీబీఐకి లేఖ రాయగలవా..? సూటిగా, స్పష్టంగా నా ప్రశ్నకు జగన్ రెడ్డి సమాధానం చెప్పగలిగితే సంతోషం' అంటూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ఏపీలో దారుణం 'జై జగన్' అని అనలేదని బట్టలు విప్పి

**విజయవాడ, జులై 16:** ఏపీలో రాజకీయాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. తాజాగా విజయవాడ, పెనమలూరులో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ అభిమానులు రెచ్చిపోయారు. 'జై జగన్' అనాలంటూ బీజేపీ కార్యకర్తకు వైసీపీ కార్యకర్తలు.. గంగాధర్, బొర్రా వెంకట్ బెదిరింపులకు పాల్పడ్డారు. జై జగన్ అనేందుకు బీజేపీ కార్యకర్త నిరాకరించడంతో.. అతని నుంచి ఫోన్, మూడు వేల రూపాయలు లాక్కొని.. ఒంటి మీద ఉన్న దుస్తులు ఊడదీసి, దాడి చేసి అవమానించినట్లు బాధితుడి తెలిపాడు.పరారీలో నిందితులు..గాయాలతో ఆసుపత్రిలో చేరిన బాధితుడు మంగళవారం (జులై 15, 2025) న పెనుమలూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు సమాచారం. పెనమలూరు పోలీసులు చెప్పిన సమాచారం మేరకు.. తాము ఈ కేసు విచారణ జరిపామని, బాధితుడి మీద నిజంగానే దాడి జరిగిందని అన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకొని అరెస్ట్ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యం వెలుగు చూసింది. ఈ దాడిని వైసీపీ అధిష్టానం ఖండిస్తుందో లేదో సమర్థిస్తుందో .

# వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు: మంత్రి ఆనం

**నెల్లూరు, జులై 16:** ఏపీలో సుపరిపాలన తొలి అడుగు పెద్ద ఎత్తున జరుగుతోందని.. సూపర్ సిక్స్ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మర్రిపాడు మండలంలో రూ.4.62 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు జరిగాయన్నారు. ఆత్మకూరులో 42 వేల కుటుంబాలను కలిశామని.. మిగిలిన కుటుంబాలను కూడా కలుస్తామని తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఆత్మకూరుకు తాగు, సాగునీరు అందించేందుకు రూ.1800 కోట్లతో హైలెవల్ కెనాల్ తెచ్చామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పనులు నిలిపేయగా, ఇప్పుడు మళ్లీ పనులు ప్రారంభించామన్నారు. హై లెవల్ కెనాల్‌తో లక్ష కుటుంబాలకు సాగునీరు, తాగునీరు అందించవచ్చని మంత్రి వెల్లడించారు.రూ.549 కోట్లతో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయన్నారు. కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పలు మెట్ట ప్రాంతాలకు వెలుగొండతో మేలు జరుగుతుందన్నారు. కేంద్రం జలజీవన్ మిషన్‌కు గతంలో రూ.28 వేల కోట్ల నిధులు ఇచ్చిందని.. కానీ గత ప్రభుత్వం



దున్నపోతు మీద వానపడ్డట్టు వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ప్రధాని మోదీతో చర్చించి, మరో రెండేళ్ల కాలం పొడిగించేలా చేశారని తెలిపారు. సోమశిల నీటిని మర్రిపాడు ప్రజలకు అందించి, వారి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రూ.10.5 లక్షల కోట్ల భారం ఇచ్చి వెళ్లిందని... ఓ వైపు ఆ అప్పులు తీరుస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. హింద్రీనీవా ప్రాజెక్ట్‌కు రూ.3900 కోట్లు కేటాయించారని.. హింద్రీనీవాను కుప్పం వద్ద కావేరీ నదిలో కలపబోతున్నామని చెప్పారు. వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు సాగుతున్నామన్నారు. రౌడీయిజం, గూండాయిజం, గంజాయి బ్యాచ్‌లు, మాఫియాలు పెట్రేగిపోతున్నాయని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా కాలేజీలు, స్కూళ్ల వద్ద తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని... యువత ఉపాధికి గండికొట్టిందని మండిపడ్డారు. ఆత్మకూరులో ఆగస్టు 1న 50 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని తెలిపారు. 1200 నుంచి 1400 మందికి స్పాట్‌లో ఉద్యోగాలు ఇవ్వనున్నారని.యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

# బాలాసోర్‌లో విద్యార్థిని ఆత్మహత్యపై నిరసనలు

## ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు

**ఒడిశా:** ఒడిశా లోని బాలాసోర్ లో బీఈడీ విద్యార్థిని ఆత్మహత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అది ముమ్మాటికీ బీజేపీ సిస్టమ్ చేసిన హత్య అని ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఒడిశా వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. విద్యార్థి సంఘాల నాయకులు, పలు పార్టీల నేతలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. ఈ ఘటనకు నిరసనగా బీజేడీ కార్యకర్తలు ఇవాళ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒడిశా అసెంబ్లీ ఎదుట ఆందోళనకు దిగారు. వందలాది మంది నిరసనకారులు విధాన్ సభ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు నీటి ఫిరంగులు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మరోవైపు విద్యార్థిని ఆత్మహత్యకు నిరసనగా బిజు జనతాదళ్ బాలాసోర్ బంద్ పాటిస్తోంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 20 ఏండ్ల బాధిత యువతి బాలాసో ర్‌లోని ఫకీర్ మోహన్ అటానమస్ కాలేజీలో బాధిత విద్యార్థిని సెకండియర్ ఇంటిగ్రేటెడ్ బీఈడీ చదువుతున్నది. అయితే, తన లైంగిక వాంఛలు తీర్చాలంటూ హెచ్‌వోడీ సమీర్ కుమార్ సాహూ కొన్ని రోజులుగా ఆమెను వేధిస్తున్నాడు. దీనిపై బాధితురాలు ఈ నెల 1న అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు కూడా



చేసింది. దీనిపై వారం రోజుల్లో చర్యలు తీసుకుంటారని ఆమె ఆశించింది. అయితే కమిటీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితురాలు, మిగతా విద్యార్థులు శనివారం (ఈనెల 12న) కాలేజీ గేట్ ముందు ఆందోళన నిర్వహించారు. హఠాత్తుగా బాధిత మహిళ.. ప్రిన్సిపల్ కార్యాలయం వద్దకు పరుగున వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. ఆమెను రక్షించడానికి ప్రయత్నించిన ఒక వ్యక్తి గాయపడ్డాడు. తోటి విద్యార్థులు వారిని భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. అయితే బాధితురాలి శరీరం 95 శాతం గాయపడటంతో మూడు రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆమె సోమవారం రాత్రి 11.46 గంటలకు మరణించింది. ఈ ఘటనకు సంబంధించి హెచ్‌వోడీ, ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసి ఇద్దరినీ అరెస్ట్ చేశారు. తన కుమార్తె మరణానికి ఐసీసీ సభ్యులే కారణమని, వాళ్లు పక్షపాత ధోరణితో ప్రవర్తించారని బాధితురాలి తండ్రి ఆరోపించారు. మృతురాలి కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. బాధితురాలి స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలకు వేలాదిమంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అది ముమ్మాటికీ బీజేపీ సిస్టమ్ చేసిన హత్య అని ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒడిశా బీజేపీ ప్రభుత్వం తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయిబీజేపీ హత్యేబాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం విఫలమయ్యిందని కాంగ్రెస్ నేత రాహుల్ మండిపడ్డారు. కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసినప్పటికీ బాధితురాలికి న్యాయం జరుగలేదని, ఆమె మృతికి సిస్టమ్ ఫెయిల్యూరే కారణమని మాజీ సీఎం నవీన్ పట్నాయక్ అన్నారు. బీజేపీ ఇచ్చిన 'బేటీ బచావో.. బేటీ పడావో' నినాదం క్రమంగా ఒడిశాలో 'బేటా పడావో.. బేటీ జలావో(కూతురిని తగుల బెట్టండి')గా మారిందని బీజేడీ మండిపడింది.

# పాకిస్థాన్‌లో ఆకస్మిక వరదలు.. 116 మంది మృతి

## వందలాది మందికి గాయాలు

**పాకిస్థాన్ :** పొరుగు దేశం పాకిస్థాన్ లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదలకు భారీగా ప్రాణ నష్టం సంభవించింది. జూన్ 26 నుంచి పాక్ అంతటా కురిసిన కుండపోత వర్షాల కారణంగా సంభవించిన వరదలకు 116 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపుగా 253 మంది వరకూ గాయపడినట్లు ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (వెల్లడించింది. వర్ష సంబంధిత ఘటనల కారణంగా గత 24 గంటల్లో మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 41 మంది గాయపడినట్లు తెలిపింది. అత్యధికంగా తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో 44 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో



37 మంది, సింధ్ ప్రావిన్స్‌లో 18 మంది, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో 16 మంది మృతిచెందారు. ఈ వర్షాల కారణంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. సుమారు ఐదుగురు గాయపడినట్లు ఎన్‌డీఎంఏ తెలిపింది. మరోవైపు ఆయా ప్రావిన్స్‌లకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ వెదర్ అలర్ట్ జారీ చేసింది. పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో గురువారం వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించొచ్చని హెచ్చరించింది.

# పోలీసులపైకి దూసుకెళ్లిన వాహనం కాంగ్రెస్

## ఎమ్మెల్యే కుమారుడిపై హత్యాయత్నం కేసు

**భోపాల్:** ఇద్దరు పోలీసులకుపైకి వాహనం దూకించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుడు ప్రయత్నించాడు. అయితే వారిద్దరూ త్రుటిలో తప్పించుకున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదైంది. మధ్యప్రదేశ్‌లోని అలీరాజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జోబాట్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే సేనా పటేల్ కుమారుడు పుష్పరాజ్ సింగ్ గత వారం రాత్రి వేళ నంబర్ ప్లేట్ లేని ఎస్‌యూవీని వేగంగా నడిపాడు. అలీరాజ్‌పూర్ బస్ స్టాండ్ సమీపంలో విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్స్ మీదకు ఆ వాహనాన్ని దూకించాడు. అయితే వారిద్దరూ త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో విద్యుత్ స్తంభాన్ని ఆ వాహనం ఢీకొట్టింది. కాగా, తీవ్రంగా గాయపడిన పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ గుజారియా జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో



వైరల్ అయ్యింది. దీంతో పోలీస్ కానిస్టేబుల్స్‌పైకి వాహనాన్ని దూకించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుడు పుష్పరాజ్ సింగ్‌పై హత్యాయత్నం కేసు నమోదైంది. పరారీలో ఉన్న అతడ్ని అరెస్ట్ చేసేందుకు డీఎస్పీ అధికారి నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు రాజకీయ ఒత్తిడితోనే తమ కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సేనా పటేల్, ఆమె భర్త మహేష్ పటేల్ ఆరోపించారు. తమ కుమారుడు నడిపిన వాహనం ప్రమాదానికి గురైందని తెలిపారు. అయితే పోలీస్ సిబ్బందిపై హత్యాయత్నంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీనిపై తాము హైకోర్టును ఆశ్రయిస్తామని మీడియాతో అన్నారు.

# ఇండియన్ ఆర్మీకి మరింత బూస్ట్


## అమెరికా నుంచి ఆ హెలికాప్టర్‌ల డెలివరీ

**రాజస్థాన్ :** భారత ఆర్మీకి మరింత బూస్ట్ అందనుంది. అమెరికానుంచి వచ్చేవారం మూడు అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు రానున్నాయి. జూలై 21న ఆ హెలికాప్టర్‌లు మన దేశానికి చేరుకోనున్నాయి. ఆ హెలికాప్టర్‌ల కోసం భారత్ ఎంతో కాలంగా ఎదురుచూస్తోంది. అనివార్య కారణాలవల్ల వాటి డెలివరీ ఆలస్యమైంది. ఆ హెలికాప్టర్‌లను శత్రుసేనలపై దాడలకు, గూఢచర్యానికి రెండు విధాలుగా వినియోగిస్తారు. అమెరికా నుంచి కొత్తగా వస్తున్న ఆ మూడు అపాచీ హెలికాప్టర్‌లను పాకిస్థాన్ సరిహద్దుల్లో మోహరించనున్నట్లు భారత రక్షణ శాఖకు చెందిన వర్గాలు తెలిపాయి. ఈ అటాక్ హెలికాప్టర్‌లు భారత వాయుసేనకు చెందిన హిండన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ కానున్నాయి. ఇండియన్ ఆర్మీ రాజస్థాన్ లోని జోధ్‌పూర్‌లో తొలి అపాచీ స్క్వాడ్రన్‌ను నెలకొల్పిన 15 నెలల తర్వాత ఈ హెలికాప్టర్‌లు భారత్‌కు వస్తున్నాయి. సప్లయ్ చైన్‌లో అంతరాయాలు, అంతర్జాతీయంగా జియోపొలిటికల్



పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఈ అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు చేరుకోవడంలో ఆలస్యం జరిగింది. ఇప్పటికే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో రెండు స్క్వాడ్రన్‌లు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయి. ఒకటి పఠాన్‌కోట్‌లో, మరొకటి జోర్హాట్‌లో పొజిషన్‌లో ఉన్నాయి. కాగా, ఇప్పటికే 2015లో అమెరికా ప్రభు త్వంతో, బోయింగ్‌తో కుదిరిన ఒప్పందం మేరకు భారత వాసేన అమెరికా నుంచి 22 అపాచీ హెలికాప్టర్‌లను కొనుగోలు చేసింది. 2020 జూలైలో అమెరికా వాటిని భారత్‌కు డెలివరీ చేసింది. అదే ఏడాది చివరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ వచ్చినప్పుడు మరో 6 అపాచీ హెలికాప్టర్‌ల కొను గోలుకు సంబంధించి ఒప్పందం కుదిరింది ఆ 6 హెలి కాప్టర్‌లకుగాను ఒప్పందంలో భాగంగా తొలి విడత మూడు హెలికాప్టర్‌లు 2024 మే, జూన్ నెలల్లో భారత్‌కు రావాల్సి ఉంది. పైన పేర్కొన్న కారణాల రీత్యా వాటి రాక ఆలస్యమైంది.

# నిమిష ప్రియను క్షమించం బ్లడ్‌మనీ కాదు న్యాయమే కావాలి



**కేరళ :** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. 'ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. డబ్బుతో పోయిన ప్రాణానికి వెలకట్టలేరని.. మాకు న్యాయం కావాలని పట్టుబడుతోంది. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నింది తులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కోట్ల) ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

# ఢిల్లీ పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు

## మూడు రోజుల వ్యవధిలోనే 10వ ఘటన

**ఢిల్లీ:** ఢిల్లీలోని పలు విద్యాసంస్థలకు వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసగా మూడో రోజైన బుధవారం నగరంలోని ఐదు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఢిల్లీలోని ద్వారక, వసంత్ కుంజ్, హౌస్ ఖాస్, పశ్చిమ్ విహార్, లోధి ఎస్టేట్‌లో ఉన్న ఐదు పాఠశాలలకు బుధవారం ఉదయం ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి. ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్, వసంత్ కుంజ్‌లోని వసంత్ వ్యాలీ స్కూల్, హౌజ్ ఖాస్‌లోని



మదర్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, లోధి ఎస్టేట్‌లోని సర్దార్ పటేల్ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. తరగతి గదుల చుట్టూ ఉంచిన బ్యాక్‌ప్యాక్‌లలో పేలుడు పరికరాలు ఉంచినట్లు బెదిరింపు సందేశంలో పేర్కొన్నారు. రోడ్‌కిల్, బెంజీ పేరుతో ఈమెయిల్స్ పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ బెదిరింపు మెయిల్స్‌తో అప్రమత్తమైన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఆయా పాఠశాలల వద్దకు చేరుకున్నారు. పాఠశాలలను ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. వీటితోపాటు ఇవాళ ఉదయం 7:15 గంటల సమయంలో సెయింట్ స్టీఫెన్స్ కళాశాలకు కూడా బాంబు బెదిరింపులు వచ్చినట్లు గుర్తించారు. మంగళవారం కూడా ఈ కళాశాలను లక్ష్యంగా చేసుకొని ఆగంతకులు బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. కాగా, గత మూడు రోజుల వ్యవధిలోనే ఢిల్లీలోని దాదాపు 10 పాఠశాలలు, ఒక కళాశాలకు ఇటువంటి బాంబు బెదిరింపులు వచ్చాయి.

# కోట్ల మంది చనిపోయినా ఇంకా యాక్టివ్‌లోనే

## ఆధార్ కార్డులు ఆర్టీఐ రిపోర్ట్‌లో వెల్లడి

**ఢిల్లీ:** దేశంలో గత 14 సంవత్సరాల్లో సుమారు 11.7 కోట్ల మంది మరణించినప్పటికీ ఆధార్ కార్డులను జారీ చేసే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) మాత్రం కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే డీయాక్టివేట్ చేసిందని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వెల్లడైంది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే చాలా తక్కువ. 2025 జూన్ నాటికి భారతదేశంలో 142.39 కోట్ల ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇక ఐక్యరాజ్యసమితి జనాభా లెక్కల ప్రకారం.. ఏప్రిల్ 2025 నాటికి దేశ మొత్తం జనాభా 146.39 కోట్లుగా ఉంది.




అయితే, 2007–2019 మధ్య ఏడాదికి సగటున 83.5 లక్షల మరణాలు నమోదయ్యాయి. ఈ లెక్కన గత 14 సంవత్సరాల్లో 11.69 కోట్ల మంది మరణించి ఉండొచ్చు. అయినప్పటికీ ఉడాయ్ ఈ 14 ఏళ్లలో కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే మరణాల ఆధారంగా డీయాక్టివేట్ చేసింది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే 10 శాతం మాత్రంగానే ఉంది. అయితే, ఈ ప్రక్రియ మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం ఆధారంగా జరుగుతుందని సమాచార హక్కు చట్టం ద్వారా ఉడాయ్ వెల్లడించింది. 2024 డిసెంబర్ 31 నాటికి మరణాల ఆధారంగా మొత్తం 1.15 కోట్ల ఆధార్ నంబర్లు డీయాక్టివేట్ చేసినట్లు ఉడాయ్ తెలిపింది.

# విప్లవాత్మక రీతిలో డ్రోన్లు వినియోగిస్తున్న

## ఆర్మీ : చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్

**న్యూఢిల్లీ:** చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. మే 10వ తేదీన.. ఆపరేషన్ సింధూర్ సమయంలో.. పాకిస్థాన్ డ్రోన్లను, డ్రోన్ ఆయుధాలను వాడిందని, కానీ ఏ ఒక్కటి కూడా భారతీయ సైనిక లేదా పౌర కేంద్రాలను దాడి చేయలేకపోయినట్లు చెప్పారు. కైనిటిక్, నాన్ కైనటిక్ పద్ధతుల్లో ఆ డ్రోన్లను కూల్చివేశామని ఆయన తెలిపారు.



కొన్ని డ్రోన్లను రికవరీ చేసినట్లు ఆయన చెప్పారు. యూఏఎస్ డ్రోన్ వ్యవస్థలు చాలా కీలకమైందని, స్వదేశీ పరిజ్ఞానంతో డెవలప్ చేసిన ఆ వ్యస్థలన్నీ ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎంతో ఉపయోగపడినట్లు తెలిపారు. మనల్ని మనం రక్షించుకునేందుకు డ్రోన్లపై ఇన్వెస్ట్ చేయాలన్నారు. యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం పెరిగినట్లు అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. వీటి గురించి చర్చించినప్పుడు.. డ్రోన్ల వ్యవస్థలో వికాసం సాధించామా లేక విప్లవాత్మక వినియోగం జరుగుతుందా అని ఆలోచించాల్సి వస్తుందన్నారు. డ్రోన్ల వ్యవస్థలో జరుగుతున్న అభివృద్ధిని వికాసంగా పరిగణించాలని, ఇక యుద్ధాల్లో వాటిని వాడుతున్న తీరును విప్లవాత్మకమైందిగా భావించాలని అనిల్ చౌహాన్ తెలిపారు. యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం విస్తరించిందన్నారు. విప్లవాత్మకమైన రీతిలో ఆర్మీ డ్రోన్లను వాడుతున్నట్లు ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో జరుగుతున్న యుద్ధాల్లో డ్రోన్ల పనితీరును ప్రత్యక్షంగా చూస్తున్న తెలిసిందే.

# ఫొటో కోసం పోజులియ్యపోయిన

## ఆలయ కమిటీ చైర్మన్

**భోపాల్:** గుడి వద్ద జరుగుతున్న పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా బిల్డప్ ఇచ్చేందుకు ఆలయ కమిటీ చైర్మన్ ప్రయత్నించారు. ఫొటో కోసం పోజులిచ్చే క్రమంలో జారి గోతిలో పడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిత్రగుప్త ఆలయం పునరుద్ధరణ పనులు జరుగుతున్నా యి. ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రఫుల్ శ్రీవాస్తవ ఆ



పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా ఫొటోలకు పోజులిచ్చేందుకు ప్రయత్నించారు. తట్టలో ఉన్న కాంక్రీట్ మెటీరియల్‌ను కార్మికురాలి నుంచి తీసుకుని లోతైన గోతిలో పోశారు. ఫొటో కోసం పోజులియ్యపోయిన ఆలయ కమిటీ చైర్మన్‌భోపాల్: గుడి వద్ద జరుగుతున్న పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా బిల్డప్ ఇచ్చేందుకు ఆలయ కమిటీ చైర్మన్ ప్రయత్నించారు. ఫొటో కోసం పోజులిచ్చే క్రమంలో జారి గోతిలో పడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిత్రగుప్త ఆలయం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రఫుల్ శ్రీవాస్తవ ఆ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా ఫొటోలకు పోజులిచ్చేందుకు ప్రయత్నించారు. తట్టలో ఉన్న కాంక్రీట్ మెటీరియల్‌ను కార్మికురాలి నుంచి తీసుకుని లోతైన గోతిలో పోశారు.

# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !


దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదింపులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు- ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్‌ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న



బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు-దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్‌ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు.

# ముఖం చాటేసిన వర్షాలు

- నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన
- వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం



**వరంగల్,జూలై16:** అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు- వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు- వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు- వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు- మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు- లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు- వర్షపాతం నమోదైంది.

# కర్కాటక సంక్రమణం

- దక్షిణాయనం ప్రారంభం (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూలై16:** ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది.






## దరఖాస్తులు పరిశీలించాక
# కొత్త కార్డులు

- ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ

**నిజామాబాద్,జూలై16:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు-, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు-, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ పక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు.

# తాడిపత్రిలో 2 రోజులపాటు పుట్లూరు రైల్వే గేట్ బంద్



**తాడిపత్రి :** తాడిపత్రిలో 2రోజులపాటు పుట్లూరు రోడ్డు వద్ద రైల్వే గేటును మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. పుట్లూరు రైల్వే గేట్ డామేజ్ హైట్ గేజ్ మరమ్మత్తులు చేస్తున్న సందర్భంగా 15వ తేదీన ఉదయం 8 నుంచి 16వ తేదీ రాత్రి 8 వరకు వాహనాల రాకపోకలు నిలిపి వేస్తున్నామన్నారు. గేటు వైపు వచ్చే వాహనాలు అనంతపురం రైల్వే వంతెన మీదుగా కడప నుంచి వచ్చే వాహనాలు నంద్యాల రోడ్డు బైపాస్ మీదుగా వెళ్లాలని సూచించారు.

# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఉప్పల చిన్న డిమాండ్.



**అనంతపురం :** అనంతపురం జిల్లాలో ఇటీవల మొహరం పండగ సందర్భంగా దళితులపైన దాడులు చేయడం అత్యంత దారుణమైన దుర్మార్గమైన చర్యగా అనంతపురం జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మరియు సభ్యులు ఈ సంఘటనను ఖండిస్తూ జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్ ని కలుస్తామని.పీర్ల పండగ సందర్భంగా గ్రామాల్లో అగ్రకులాల వారు దళితులను పానకాలు గుడిలోకి ఎల్లకుండా అడ్డుకోవడం అదేవిధంగా అలావు ఆడితే ఆడకూడదని అడ్డుకోవడం రకరకాల కుల వివక్షతను పాటిస్తూ అనేక గ్రామాల్లో శె ట్టూరు మండలం మా కోడికి గ్రామంలో గంగాధర్ అనే దళిత యువకుడ్ని ముక్కుమ్మడిగా దాడి చేయడం దారుణమని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల చిన్న ఆవేదన వ్యక్తం చేశారు ఆదే గ్రామానికి చెందిన బీసీ కులాలు వారు దళితుడు మా కన్నా ముందు గుడిలోకి పానకాలు తీసుకువెళ్లినాడని మాదిగ నా కొడకా అంటూ దాడి చేయడం జరిగింది. అదేవిధంగా చాభాల గ్రామంలో దళితులు అలాయి ఆడకూడదని అగ్రకులాల వల్ల అడ్డుకున్నారు గతంలో కూడా దళితుల మీద ఈ గ్రామంలో దాడి జరిగింది. గార్లదిన్నె మండలం పాత కల్లూరు లో దళిత యువకున్ని మా ముందు అలై అడుతావా అంటూ గ్రామంలో ఒక జవాన్ కుటుంబా సభ్యులు దాడి చేయడం జరిగింది. ఈ సంఘటన సంబంధించి ఇంతవరకు ఎఫ్ఐఆర్ కాకపోవడం శోచనీయమం పోలీసులు ఫిర్యాదు అందిన వెంటనే కేసులు నమోదు చేయడం లేదు. కూడేరు మండలం జల్లపల్లి గ్రామంలో ఎరుకల యువకుల పైన కూడా దాడిచేశారని దళిత గిరిజన యువకులపై .ఈ రకంగా అనేక గ్రామాల్లో దాడులు కు తెగబడుతున్నారని ఇటీవల జరిగిన మొహరం పండుగ సందర్భంగా దళితులపై జరిగిన దాడుల్లో కచ్చితంగా అరెస్ట్ చేసి నిందితులను వెంటనే రిమాండ్ కు పంపాలని జిల్లా ఎస్పీ ని కోరుతామని ఎస్సీ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసన సభ్యులు శ్రీ చిర్రి బాలరాజు



**పోలవరం :** నిర్వహించిన ఎం. జనవాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు హాజరై తమ సమస్యలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పోలవరం శాసన సభ్యులు శ్రీ చిర్రి బాలరాజు గారు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు.కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి శ్రీ గడ్డమనగు రవికుమార్ నాయకులు కుమార్ నాయుడు పాల్గొన్నారు.

# నేతన్నలకు పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి :** పెద్దవడుగూరు మండల కేంద్రం లోని దివాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పెద్దవడుగూరు క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా చేనేత సోదర సోదరీమణ ులకు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి చేతులమీదుగా మొదట విడత చేనేత పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 156 మగ్గం పనిముట్లు క్రిష్టిపాడు పెద్దవడుగూరు విరుపాపురం ఆవులంపల్లి చిన్నవడుగూరు కొత్తపల్లి తదితర గ్రామాలలోని చేనేత లబ్ధిదారులకు త్రీ లీవర్ లిఫ్టింగ్ మిషన్లు టూ లివర్ లిఫ్టింగ్ మిషన్లు మరియు ఫ్రేమ్ రూములు పంపిణీ చేయడం జరిగింది. దానితోపాటు శాసనసభ్యులు చేనేత కళాకారులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త టెక్నాలజీ అలవర్చుకొని ముందుకు పోతూ సుఖమైన జీవితం గడపాలని నూతన వరవడిలో మగ్గం చీరలు నేసి సొసైటీకి మంచి చేకూర్చాలని మరియు ఈరోజు పంపిణీ చేసిన పరికరాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయని బాగా ఉపయోగించుకోవాలని కోరారు. దానితో పాటు ఇప్పుడు పంపిణీ చేయు పరికరాలు చేనేతకారులకు వారి శ్రమను తగ్గించి ఎక్కువ రోజులు పనిచేయు విధంగా చేస్తాయని తెలియజేశారు. ఈ క్లస్టర్ లో మూడు సంవత్సరాలలో అమలు చేయబడతాయి. అందులో భాగంగా మొదటి విడతలో 143 లీవర్ లిఫ్టింగ్ మిషన్లు 7 ఫ్రేమ్ రూమ్ లు, 6 టు లివర్ లిఫ్టింగ్ మిషన్లు చేనేత కళాకారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జోలి శాఖ అధికారి వరప్రసాద్ అభివృద్ధి అధికారి బసవరాజు సహాయ అభివృద్ధి అధికారి మరియునోడల్ ఆఫీసర్ మురళీమోహన్ సహాయ అభివృద్ధి అధికారి కాంతారావు మరియు హరి ప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో ఏపీడి పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి అందని ద్రాక్షే అవుతున్నదా !

### (17 జూలై "ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో అశాంతి, అసహనాలు అసాధారణంగా పెరుగుతున్నాయి. యుద్ధాల్లో చిన్నారులు సహితం సమిధలు అవుతున్నారు. మారణహోమాలు యధేచ్ఛగా రెక్కలు విచ్చుకుంటున్నాయి. మానవత్వాలు మంటగలుస్తున్నాయి. ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. మానవ హక్కుల హననాలు నిత్యకృత్యం అవుతున్నాయి. రాజకీయ కీచులాటలు రక్తం చిందుస్తున్నాయి. యుద్ధ నేరాలు పెచ్చరిల్లుతున్నాయి. అంతర్జాతీయంగా న్యాయ దేవత ఒంటరి పోతున్నది.అంతర్జాతీయ న్యాయం దూరపు కొండ వలె కనిపిస్తున్నది. అంతర్జాతీయ న్యాయం అనగా మారణహోమం, మానవాళికా వ్యతిరేకంగా నేరాలు, యుద్ధ నేరాలు, హింస, బలవంతపు కిడ్నాపులు లాంటి తీవ్రమైన నేరాలకు జవాబుదారీతనం పొందడం అని అర్థం చేసుకోవాలి. పలు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు, పలు జాతుల మధ్య కొనసాగుతున్న సంఘర్షణలు ప్రపంచ శాంతికి విఘాతంగా నిలుస్తున్నాయి. యుద్ధాలు నేరాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాయి. యుద్ధాల్లో జరుగుతున్న అఘాయిత్యాలకు అంతర్జాతీయ పౌర సమాజమే బాధ్యత వహించాలి. న్యాయం కోసం ప్రపంచ మానవాళి గళం విప్పాలి. "ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసిసి)" తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మానవ హక్కులను పునర్ ప్రతిష్టించాలి.

**ప్రపంచ శాంతి స్థాపనకు తీవ్ర విఘాతాలు:**

ఉక్రెయిన్, గాజా, ఆఫ్రికాల్లో సధారణ పౌర సమాజం ఆక్రందనాలు హద్దులు దాటుతున్నాయి. ప్రపంచ స్థాయిలో మానవాళి ఎదుర్కొంటున్న ఇలాంటి వేదనలకు అంతర్జాతీయ స్థాయిలో న్యాయం కల్పించడానికి 1998 నుంచి ప్రతి ఏట 17 జూలై రోజున "ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం" లేదా "వరల్డ్ డే ఫర్ ఇంటర్నేషనల్ జస్టిస్"ను పాటించడం జరుగుతున్నది. 17 జూలై 1998న అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు స్థాపించబడడంతో దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. నేటి డిజిటల్ ప్రపంచంలో బహు పాక్షికవాదం, న్యాయ సూత్రాలు పలు సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ శాంతి, జవాబుదారీతనం, బాధితులకు హక్కులను కల్పించడం మరో సవాళుగా నిలుస్తున్నది. దేశాల సరిహద్దులు దాటి రాజకీయ ప్రాధాన్యాలను మరిచి సమ న్యాయ కల్పనకు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నం అయ్యింది. నేడు సాధారణ పౌరులకు న్యాయం, జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణలు పొందే కనీస హక్కులను వారికి కల్పించాలి. మారణోమం, ఊచకోతల్ని మనందరం నిర్భయంగా వ్యతిరేకించాలి. ఐసిసికి పూర్తి స్వేచ్ఛను కల్పించి సత్వర న్యాయాన్ని సుసాధ్యం చేయాలి. తీవ్రమైన నేరాలను అంతర్జాతీయ న్యాయ స్థానం తీవ్రమైనవిగా భావించాలి.

**ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ కార్యక్రమాలు:**

చట్ట పాలన, మానవ హక్కుల రక్షణ, తీవ్రమైన నేరాలకు జవాబుదారీతనం,దురాక్రమణ చర్యలను నివారించడం, మారణహోమాలకు ఐసిసి నిబద్ధతను పునరుద్ఘాటించాలి. అంతర్జాతీయ నేరాలకు పాల్పడిన వ్యక్తులకు తగు శిక్షలు విధించాలి. ప్రపంచ స్థాయిలో శాంతి భద్రతలను కాపాడడం, భవిష్యత్తు దురాగతాలను నివారించడానికి ఐసిసి మెరుగైన పాత్రను నిర్వహించాలి. ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేదికగా అవగాహనలు పెంచడం, మానవ హక్కుల పరిరక్షణ సంస్థలకు మద్దతు ఇవ్వడం, సెమినార్లు/కార్యశాలలు నిర్వహించడం, ఐసిసిని బలోపేతం చేయడం, ప్రపంచ న్యాయం కోసం పరితపించడం లాంటివి విధిగా నిర్వహించాలి. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం, అమాయక బాధితులకు సత్వర న్యాయం కల్పించడంమారణహోమాలకు అడ్డుకట్ట వేయడం, మానవీతకు పట్టం కట్టడం, మానవాళి శ్రేయస్సుకు గొడుగులు పట్టడం లాంటివి నిరంతరం కొనసాగితేనే ప్రపంచ శాంతి పావురం స్వేచ్ఛగా తిరుగుతుంది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఆగస్టు10న విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం10వ వార్షికోత్సవం



**ఏలూరు జిల్లా :** విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం 10వవార్షికోత్సవం ఆగస్ట్ 10వతేదిసాయంత్రం 4గం నుండి స్థానిక వైఎంహెచ్ హాలులో నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు అప్పలభక్తుల శివకేశవ రావు(శివ శ్రీ) కార్యదర్శి జగదీష్ లు బుధవారం తెలిపారు. ఈవార్షికోత్సవంలోప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు.విభిన్న రంగాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగిన విశ్వబ్రాహ్మణ ప్రముఖులను సన్మానించ నున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథులుగా బ్రహ్మం మఠంనుండి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పౌత్రి జగన్మాత ఈశ్వరి మహాదేవి మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమార స్వామి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (నేర విభాగం తెలంగాణ రాష్ట్రం)కె.కిరణ్ కుమార్,తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి శీతారామాంజనేయచౌదరి. విచ్చేయనున్నారని తెలిపారు. అలాగే కాద రాంబాబు కెకెఎస్ సంస్థల అధినేత కు వాణిజ్య రత్న పురస్కారం,డా.కర్రిసత్యన్నారాయణ ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజి నిపుణులను వైద్యరత్న పురస్కారం తోను, సీనియర్ స్వర్ణకారులు పొడుగు సత్యన్నారాయణమూర్తికి. స్వర్ణశిల్పి పురస్కారాన్ని, సీనియర్ కార్పెంటర్ అద్దంకి సత్యన్నారాయణ కు దారుశి ల్పి పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు.సంఘీయులు ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.కాగా ఈ వార్షికోత్సవ బ్రోచర్ ను సంఘం నాయకులు కార్యాలయంలో ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శివశ్రీ, కార్యదర్శి లంకలపల్లిజగదీష్ , ఉపాధ్యక్షులు లక్కోజు వెంకటేశ్వరరావు ( కొండబాబు). సహాయ కార్యదర్శి కోడూరి రామకృష్ణ, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు బొద్దూరి నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల అరెస్టు అక్రమం

**ఏలూరు జిల్లా :** ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు. ఏలూరు:దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ కార్మికులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అని ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు.బుధవారం ఏలూరు నగరంలోని మున్సిపల్ కార్యాలయం 3 వ సర్కిల్ వద్ద మున్సి పల్ పారిశుధ్య కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న భజంత్రీశ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్, కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాల న్నారు.పర్మినెంట్ కార్మికులకు అపరిష్కృతంగా ఉన్న ఆరు డిఏలు,సరెండర్ లీవ్,ఎన్ కాష్ మెంట్ చెల్లింపుకు తక్షణం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యుటీ చెల్లించాలన్నారు.తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం చలో విజయవాడ కార్యక్రమం తలపెట్టిన నేపథ్యంలో ప్రభుత్వం అన్యాయంగా మున్సిపల్ కార్మి కులను అరెస్టు చేసిందని విమర్శించారు. తక్షణం తమ న్యాయ మైన తమ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించి పరిష్కారం చేయాలని,లేని పక్షంలో భవిష్యత్తులో పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో యూని యన్ ఉపాధ్యక్షులు దొడ్డిగర్ల నాగబాబు, నగర ఉపాధ్యక్షులు బంగారు దుర్గాప్రసాద రావు,యూనియన్ సభ్యులు వంశీ, సోమధుల మల్లేశ్వరరావు, దుర్గారావు,బంగారు అంకమ్మ,అర్జీ సత్యవతి,తోట శాంతి,బంగారు కుమారి,పెందుర్తి రమణమ్మ, పొట్లూరు సురేష్,మాడుగుల దుర్గ భవాని,తదితరులు పాల్గొన్నారు.




# గడిచిన ఐదేళ్లు పింఛన్లు రాకుండా అడ్డుకున్నారు.ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం :** హంద్రీనీవాకు 3500 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం

అశోక్ గజపతి రాజు కు గవర్నర్ పదవి ఇవ్వడం గొప్ప విషయమని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, ఇల్లు మంజూరు చేయిస్తాంప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన.ఎమ్మెల్యే అమిలినేని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదాపింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్ మండల పార్టీ నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలతో కలసి పాల్గొనగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలో ఉన్న మహర్షి వాల్మీకి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహాలకు పూల





మాల వేసి ముందుకు సాగారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో ఒక్కరికి కూడా పింఛన్ అందించకుండా ఉన్న పింఛన్లు కూడా తొలగించారని రాష్ట్ర అభివృద్ధి చేయకుండా సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి హంద్రీనీవా కాలువ పనుల కోసం 3500 కోట్లు వెచ్చించారని తద్వారా మరింత ఎక్కువ మొత్తంలో నీటిని తీసుకోవచ్చన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మంచి మనిషి పూసపాటి అశోక్ గజపతి రాజు కు గోవా గవర్నర్ గా కేంద్ర ప్రభుత్వం నియమించడం, అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు వారిపై ఉన్న నమ్మకం అని అన్నారు పేరాలసిస్ వ్యాదితో బాధపడుతున్న వడ్డే రామాంజనేయులుకు మందుల కోసం 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు..

# ధార్మిక విషయాలలో సరైన అవగాహన లేక ముస్లిలు వెనుకబడి ఉన్నారు... జంగారెడ్డిగూడెం జెఏసి

**ఏలూరు జిల్లా :** లుఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామం మస్జిద్ లో తాడువాయి, జీలుగుమిల్లి, దర్భగూడెం, అప్పలరాజుగూడెం, వేగవరం మసీదు పెద్దలతో జంగారెడ్డిగూడెం జేఏసీ సభ్యులు సమావేశం అవటం జరిగింది.విద్య విషయంలో ముస్లింలు అందరి కంటే వెనకబడి ఉన్నారు. విద్య లేకపోవడం వలన ముస్లిం సమాజం రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా పురోగతి సాధించలేకపోతుందని అదేవిధంగా ధార్మిక విషయాల్లో కూడా ముస్లింలు సరైన అవగాహన లేక వెనకబడి ఉండటం జరుగుతుందని, ముస్లిం పిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించడానికి ప్రయత్నాలు చేయాలని దానికి జంగారెడ్డిగూడెం జేఏసీ సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని జంగారెడ్డిగూడెం జేఏసీ సభ్యులు షేక్ ముస్తఫా తెలిపారు. గ్రామాల్లో ఎక్కువగా ముస్లింల పిల్లలు మధ్యలోనే విద్య మానేస్తున్న విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని 18 సంవత్సరాల లోపు బాల బాలికలతో పని చేయించటం నేరమని మొహమ్మద్ నబీ తెలియ జేశారు. ఇప్పటికైనా ముస్లిం సోదరులు తమ పిల్లలను చక్కటి చదువులను చదివించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని లేని పరిస్థితులలో ముస్లిం సమాజం ఇంకా వెనక పడిపోయే ప్రమాదం ఉందని షేక్ నజీర్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ముస్తఫా, షేక్ బాజీ (టిప్ టాప్) షేక్ యాకూబ్, షేక్ నజీర్ భాష, షేక్ ఆదిల్, షేక్ ముస్తాక్, మహమ్మద్ నబీ (టీచర్) అబ్దుల్ షాహిన్, అస్మత్ అలీ,అస్మల్ బెగ్, ఇస్మాయిల్, మీరావలి, మస్తాన్, ఇస్మాయిల్, మొహిద్దిన్, ఖాసిం, షఫీ, రషీద్, ఫాజిల్, పీరు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు నగరానికి 'న్యూ లుక్' తేవాలి మంత్రి టీజీ భరత్

**మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్**
**ఆగస్టు ఆఖరు నాటికి పార్కులను తీర్చిదిద్దాలి**
**రహదారులపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు**
**ప్రగతి పనులు పూర్తి చేయడంలో జాప్యం తగదు**



**కర్నూలు :** నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది 'న్యూ లుక్' తేవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసె సింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనర్ పి.విశ్వనాథపై ఉన్నతాధికారుల్లో మంచి అభిప్రాయం ఉందని, పనితీరు బాగుంటుందని మంత్రి కితాబిచ్చారు. విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అయిందని, ఇక మిగిలిన మూడున్నరేళ్ళలో, అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయొద్దని స్పష్టం చేశారు. పనులకు భూమిపూజ చేసిన తర్వాత నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని, పనులు పటిష్టంగా ఉండేందుకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులను చేపట్టకుండా జాప్యం చేస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి జమ్మి చెట్టు వరకు హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలని, బండ్ మరింత పటిష్టంగా ఉండేందుకు జలవనరుల శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకుల నాణ్యత సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ఆగస్టు ఆఖరు నాటికి పార్కుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులపై ఎక్కడా గుంతలు కనబడకుండా ఎప్పటికప్పుడు పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ నాటికి 30 వేల మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్స్‌లలో ఉన్న సచివాలయాను ఖాళీ చేసి, వాటి పైకి తరలించడం లేదా మరోచోటికి మార్చే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల విస్తరణ పనులు జాప్యం చేయొద్దని, స్థలం కోల్పోయే బాధితులతో త్వరితగతిన మాట్లాడి నష్టపరిహారం అందించాలని, త్వరగా విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. వెండర్ జోన్లను సైతం ఆలస్యం చేయకుండా త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, మంజూర్ బాష, కార్పొరేటర్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు

## రంపచోడవరం: ఏకలవ్య పాఠశాలలో 44 ఖాళీలు



**అల్లూరు జిల్లా :** రంపచోడవరం డివిజన్లో 5 ఏకలవ్య విద్యాలయాల్లో,ఆరవ తరగతి ప్రవేశానికి 44 సీట్లు ఖాళీలు ఉన్నాయని అడ్మిషన్స్ కన్వీనర్ శంకర్ ప్రసాద్ బుధ వారం తెలిపారు. రంపచోడవరం 14,అడ్డతీగల 10, మారేడివిల్లి 4 రాజమండ్రి 9 వై రామవరం 7, ఖాళీలు ఉన్నాయని తెలిపారు. త్వరలో మూడో విడత అడ్మిషన్ ప్రక్రియలో ఈ సీట్లు భర్తీ చేస్తామన్నారు. గతంలో నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్ష రాసిన వారు మాత్రమే అర్హులని తెలిపారు.

## సరుకు రవాణా మరియు వాహనాల పరిమితులకు సంబంధించి నియంత్రణ ఉండాలి-ఎమ్మెల్యే రోషన్ కుమార్



**ఏలూరు జిల్లా :** భారీ వాహనాల రాకపోకలు మరియు పరిమితు లకు మించి సరుకు రవాణా తదితర అంశాలపై రవాణ శాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించాలని చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ సూచించారు. మంగళవారం ఆయన ఏలూరు లోని గౌతమి మీటింగ్ హాల్ వద్ద జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మరియు రవాణాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. వాహన చట్ట ప్రకారం నియమ నిబంధనలు పాటించాలని ఎంఎల్ఏ సూచించారు

## జీవో నెంబర్ -3 పునరుద్ధరణకు చర్యలు : డైరెక్టర్




**అల్లూరు జిల్లా :** గిరిజన ప్రాంతంలో అన్ని ఉద్యోగులు గిరిజనులకు కల్పించే జీవో నెంబర్- 3 పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తుందని గిరిజన సంక్షేమ డైరెక్టర్ భార్గవి అన్నారు. రంపచోడవరం లో వివిధ గిరిజన సంఘాల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ జీవో ద్వారా రాష్ట్రంలో 4,626 మంది గిరిజనులకు ఉద్యోగాలు గతంలో కల్పించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ జీవో రద్దు చేయడంతో గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వలేదని పలు సంఘాల నాయకులు అన్నారు.

## 20 రేటు చేసే స్టింగ్ కూల్ డ్రింగ్స్ 5 రూపాయలకే అమ్ముతున్నా పెప్సీ కంపెనీ





**మదనపల్లి :**కురబల కోట మండలం అంగల్లు పంచాయితి లో డేట్ అయిపోయిన పెప్సీ బాటిల్ ను 20రూపాయిలు చేసే పెప్సీ బాటిల్ కేవలం ఐదు రూపాయలకే పెప్సీ కంపెనీ ఎంప్లాయిస్ మినిట్స్ కాలేజీ ఎదురుగ, విశ్వం కాలేజీ ఎదురుగ. మరియు అక్కడక్కడా అవుట్ లెట్స్ పెట్టారని విషయం తెలుసుకున్న ప్రజలు అక్కడ చేరిన నాయకులు జనసేన టీం దృష్టికి తెచ్చారు వెంటనే స్పందిం చిన జనసేన టీం కంప్లైంట్ ఎక్సపెయిరెడ్ స్ట్రింగ్స్ అమ్ముతున్నారని తక్కువ రేట్ కి అని మేము మా జనసేన టీం తో వెళ్లి చెక్ చేస్తే వాటిలో కొన్ని ఎక్స్పైరిడ్ ఉన్నాయని కొన్ని పది రోజులు డేస్ టైంఎక్సపెయిరెడ్ ఉన్నవి ఉన్నాయని స్టింగ్ కూల్ డ్రింక్స్ వల్ల ప్రజలకి చాలా ఇబ్బంది అవుతుందని వాటిని పక్కన పెట్టించి 10 డేస్ ఎక్సపెయిరెడ్ టైం ఉన్నవి మాత్రమే అమ్ముకోమన్నామని జనసేన టీం సభ్యులు సోముశేఖర్, శెట్టి రాజేష్, బండి వినోద్, చలపతి తదితరులుతెలిపారు. ప్రజలకు ఇబ్బంది పడే పని ఏ పని చేసినా వారిని ఉపేక్షించమని శెట్టి రాజేష్ జనసేన టీం లీడర్.కురబలకోట మండలం. నాయకులు కార్యకర్తలు హెచ్చరించారు

## అపో ఆర్ ఆశీర్వాదం మరణం చాలా బాధాకరం ప్రజా సంఘాలు విచారణ వ్యక్తం



**అల్లూరి జిల్లా :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం కొనలోవ గ్రామం ఆపో ఆ ర్ అశ్విరోదం ప్రధాన సంఘాలు నడుపుతూ మంచి చెవకుడిగ పేరు పొందారని అందరి హృదయాలలో స్థిరంగా నిలిచిపోయారని సంఘాల నాయకులు బాధ పడుతూ వీడ్కోలు తెలిపారు, ఈ కార్యక్రమంలోఅల్లూరి జిల్లా ఇన్ ఛార్జీ, బి, రమణ, కొనలోవ, పాల్గొన్నారు

## సమ్మెట వారి గూడెంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్






**ఏలూరు జిల్లా :** చింతలపూడి మండలం సమ్మిటివారి గూడెం గ్రామంలో సుపరి పరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్.ఇంటింటికి మహిళ లు హారతి ఇచ్చి ఎమ్మెల్యే గారికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్.సుపరి పరిపాలన తొలి అడుగు కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి వెంకటేశ్వరరావు. నాయకులు చిట్లూరి. ధర్మరాజు. టిడిపి పట్టణ అధ్యక్షులు. ఇసుక శ్రీను. కోటకు నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమ్మె నాలుగవ రోజు మున్సిపల్ ఇంజనీరింగ్ శానిటేషన్ కార్మికుల ర్యాలీ, మనవహారం






**తాడిపత్రి,** :ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి ఐ టి యూ)ఆధ్వర్యంలో సాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెల నాలుగవ రోజు శానిటేషన్ కార్మికుల సైతం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాత మున్సిపల్ కార్యాలయం నుండి అశోక్ పిల్లర్ సర్కిల్ వరకు ర్యాలీగా సాగిన కార్మికులు, అనంతరం అక్కడే మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు ఏటీఎం నాగరాజు, సిఐటియు నాయకులు జగన్మోహన్ రెడ్డి ఉమా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు మరియు సిఐటియు నాయకులు ఉమా గౌడ్ మాట్లాడుతూ:జీవో నం.36 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలిరిటైర్మెంట్ బెనిఫిట్స్ 75,000 రూపాయలు ఇవ్వాలిదాహ సంస్కార ఖర్చులకు రూ. 20,000 అమలు చేయాలిజీవో నం. 16 15 లను సవరించాలిపీఆర్సీ అమలు చేయాలి చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలి రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని పలు డిమాండ్లు ప్రభుత్వానికి చేరవేశారురాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చకపోతే, సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామాంజనేయులు రామ్మోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీరాములు,జుబేర్ బాబు, భాష, ప్రసాద్ తదితరులు.

## ఆర్ డి టి సంస్థ కి ఎఫ్ సి ఆర్ ఏ వెంటనే రెన్యువల్ చేయాలి కుళ్లాయప్ప డిమాండ్







**అనంతపురం :**ఆర్డీటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ వెంటనే రెన్యూవల్ చేయాలని నిరుద్యోగులకు విన్సెంట్ ఫెర్రర్ సెంట్రల్ లైబ్రరీ వజ్రాయుధం లాంటిదని లిబర్టీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ బి కుల్లాయప్ప డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅనంతపురం జిల్లా కేంద్రం లోని డిజిటల్ సెంట్రల్ లైబ్రరీ ముందర లిబర్టీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల, విద్యార్థులతో కలిసి విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి సేవ్ ఆర్ డి టి, ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని నినాదాలు చేయడం జరిగిందని ఆర్ డి టి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేదలకు కొన్ని సంవత్సరాలుగా విద్యా ,ఉపాధి, వైద్యం, ఇల్లు నిర్మాణం, వ్యవసాయ పనిముట్లు, క్రీడలు, మొదలైన రంగాల్లో పేద ప్రజలకు ఎనలేని సేవలు చేస్తూ వస్తున్నది, జిల్లాలో దాదాపు ఐదు లక్షల మంది ఆర్ డి టి సంస్థ ద్వారా లబ్ధి పొందిన వారు ఉన్నారు అనేక వేల మంది ఉచితంగా గృహాలు లబ్ధి పొందినారు, వందల మంది విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలో చదివి ప్రభుత్వ, ప్రైవేటు ,ఉద్యోగాలు చేస్తున్నారు,, ఈ సెంట్రల్ లైబ్రరీని కూడా ఆర్డిటి సంస్థ సొంత నిధులతో డిజిటల్ లైబ్రరీగా నిర్మించడం జరిగిందని ఈ లైబ్రరీ ద్వారా అనేక వేల మంది నిరుద్యోగులు ఇక్కడ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతూ చాలా మంది ఉద్యోగాలు సంపాదించారు, ఇన్ని సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుంచి వచ్చే విరాళాలు రానివ్వకుండా ఎఫ్ సి ఆర్ ఏ ను నిలుపుదల చేయడం జరిగిందని దిని ద్వారా రాబోయే రోజుల్లో ఆర్డిటి సంస్థ మూతపడే అవకాశం ఉన్నది, కావున కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని, పేద విద్యార్థులను,నిరుద్యోగులను ,ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో నిరుద్యోగ విద్యార్థులు లింగమయ్య, ప్రకాష్, సుజాత, రాజేష్, కల్పన, రమేషు ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన క్యాన్సర్ పరిశోధనలో జగన్మోహన్ రెడ్డికి పీహెచ్ డీ

**పటాన్ చెరు :**క్యాన్సర్ నిరోధక ఔషధ అభివృద్ధి రంగానికి గణనీయమైన సహకారాన్ని అందించిన, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వి.జగన్మోహన్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. ట్రయాజోల్ హైబ్రిడ్ నైట్రోజన్ హెటెరోసైక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణ, జీవ మూల్యాంకనంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల ఈ విషయాన్ని వెల్లడించారు. క్లిక్ కెమిస్ట్రీ, రామాచారి OrgAKC పద్ధతులను ఉపయోగించి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి నూతన సల్ఫోనిల్-1,2,3- ట్రయాజోల్-పిరిమిడిన్ హైబ్రిడ్ లను సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. ఈ సమ్మేళనాలు వివిధ మానవ క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా శక్తివంతమైన ఇన్ విట్రో సైటోటాక్సిసిటీని ప్రదర్శించాయన్నారు. HeLa, MCF-7, A-549 and EGFR నిరోధక పరీక్షలలో ప్రామాణిక ఔషధ ఎర్లోటినిబ్ ను అధిగమించినట్టు తెలియజేశారు. డాక్టర్ రెడ్డి అభివృద్ధి చేసిన ఉత్పన్నాలు రొమ్ము క్యాన్సర్ కణ తంతువులు MCF-7 and MDA-MB-231 లకు వ్యతిరేకంగా ఆశాజనకమైన కార్యాచరణను చూపాయన్నారు. EGFR, ట్యూబులిన్ పాలిమరైజేషన్ వంటి కీలకమైన క్యాన్సర్ సంబంధిత మార్గాలను లక్ష్యంగా చేసుకోవడంలో ట్రయాజోల్-ఆధారిత స్కాఫోల్డ్‌ల చికిత్సా సామర్థ్యాన్ని ఆయన పరిశోధన విశ్లేషించినట్టు తెలిపారు. డాక్టర్ జగన్మోహన్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.



## చాటలమ్మ,పరకలమ్మ ఆశీస్సులతో నార్పలలో కరుణించిన వానదేవుడు

**గ్రామ సంప్రదాయానికి గొప్ప గుర్తింపు**
**విజయకుమార్ బాబు**



**అనంతపురం :**నార్పల కరువుమండలం కావటంతో అడగంటుతున్న పొలాలు,ఎండిపోతున్న రైతన్న గొంతుక,ఇది ప్రజల దుఃఖాన్ని గుర్తించిన ఆకుల విజయ్ కుమార్ బాబు,కరుణించిన వానదేవుడు,నార్పల మండలంలో,నిన్నటి రోజు భక్తి శ్రద్ధలతో జరిగిన ప్రత్యేక పూజలు ఫలితంగా వరుణ దేవుడు కరుణించాడనే ఆనంద వాతావరణం నెలకొంది.నార్పల గ్రామంలోని ప్రముఖ యువ నాయకుడు ఆకుల విజయకుమార్ బాబు ఆధ్వర్యంలో,గ్రామ ప్రజలు మరియు కార్యకర్తల సమక్షంలో చాటలమ్మ,పరకలమ్మకు ఘనంగా పూజలు నిర్వహించారు.గ్రామ సరిహద్దుల్లో వేదమంత్రోచ్చార ణలతో, సంప్రదాయ బద్ధంగా ఈ పూజలు నిర్వహించగా మరుసటి రోజు 24 గంటల వ్యవధిలోనే మండలం లో మోస్తరు వర్షం కురవడం విశేషం."ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా భక్తి విశ్వాసాలతో చాటలమ్మకు పూజలు చేయగా వెంటనే వాన పడటంతో ఇది అమ్మవారి కరుణే అని భావిస్తున్నాం" అని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామస్తుల విశ్వాసం,సమష్టి ప్రార్థనలకు వరుణదేవుడు స్పందించాడన్న నమ్మకంతో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణాన్ని సృష్టించారు.

# జాగృతి పోరాటంపై బీసీ చౌక్ పుస్తకం..

**కవితకు అందజేసిన రాష్ట్ర నేత డా.శ్రీకాంత్ గౌడ్.**



**ఇనుగుర్తి:** తెలంగాణ జాగృతి గత సంవత్సరం నర నుంచి చేస్తున్న పోరాటాలను అభినందిస్తూ కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొ.చింతం ప్రవీణ్ బిసిచౌక్ పుస్తకాన్ని రాశారు. దీనిని మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన జాగృతి రాష్ట్ర సీనియర్ నేత డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బుధవారం ఆమె నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ బిసి సాహితీ పరులను ఏకం చేసి ఈ తరహా పుస్తకాలను మరెన్నో తీసుక రావాలని కవిత ను కోరారు, సానుకూలంగా స్పంచిన కవిత ఆ దిశగా త్వరలో కొన్ని కార్యక్రమంలు తీసుకుందామని చెప్పినట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# రక్షణ నిధులను కాజేసే కుట్రను భగ్నం చేయాలి



**హైదరాబాద్:** రైతుల పోరాటాన్ని కాదని కార్పొరేట్లకు వేల ఎకరాలు కట్టబెడతామంటున్న నారా లోకేష్ ప్రకటనను ఖండించిన సంయుక్త కిసాన్ మోర్చా ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు. బెంగుళూరు ఎయిర్ పోర్టు సమీపములో ని దేవనహళ్ళి వద్ద ఏరోస్పేస్ పార్కు ఏర్పాటు చేసే ప్రతిపాదనను స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ 1198 రోజుల చారిత్రాత్మక పోరాటం చేశారు. రైతుల నుండి, పౌర సమాజం నుండి వచ్చిన స్పందనను మన్నించి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ భూ సేకరణను ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు, దీనిని దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ స్వాగతిం చాయి. అయితే వెనువెంటనే ఆంధ్రప్రదేశ్ ఐ.టి. శాఖామాత్యులు నారా లోకేష్ గారు 8000 ఎకరాల భూమిని యిస్తామని ప్రకటన చేయటాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. లేపాక్షి నాలెడ్జ్ పార్కు భూముల రైతుల ఆమోదం లేకుండ, 2013 భూసేకరణ చట్టపరమైన నష్టపరిహారం చెల్లించకుండా రైతుల భూములు కట్టపెట్టేందుకు ప్రభుత్వానికి అధికారం లేదు.నరేంద్ర మోడి ప్రాపకంతో రిలయన్స్ అనిల్ అంబాని, గౌతం అదానిలు వేలాది కోట్ల రూపాయల రక్షణ నిధులను కాజేసే కుట్రను భగ్నం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. కన్వీనర్ , ఎ.పి.రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, సంయుక్త కిసాన్ మోర్చా, ఆంధ్ర ప్రదేశ్, మాజీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ లోక్ సభ ఎంపీ వడ్డే శోభనాద్రీశ్వర రావు ప్రకటనలో తెలిపారు.

# రామచందర్‌రావుకు సన్మానం



**హైదరాబాద్:** బీజేపీ రాష్ట్రాధ్యక్షుడిగా రామ్‌చందర్ రావు బాధ్యతలు స్వీకరించిన సంధర్బంగా రంగా రెడ్డి జిల్ల కోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన అభినందన సభలో వారిని శాలునతో సన్మమానించి అభినందనలు తెలిపిన రంగా ప్రవీణ్ కుమార్, గులగారి కృష్ణా, పైల్ల అరవిందా రెడ్డి, పిటం ప్రదీప్, సంఘిశెట్టి నరసింహా, వెంకట్ రావ్, న్యాయవాదులు పాల్గొన్నారు.ద

# ప్రతి పల్లెకు బీటీ రోడ్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి:** పూడూరు మండల పరిధిలోని చిట్టెంపల్లి నుండి లాల్ పహాడ్ వరకు నూతనంగా రూ.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బిటీ రోడ్డు పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడు తూ...ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లక అధిక ప్రాధాన్యతఇస్తున్నామని,పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు ప్రతి పల్లెకు బీటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లేన్లుగా రోడ్డును నిర్మిస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం,అభివృద్ధిపై దృష్టి పెట్టిందని, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, డిసిసి ఉపాధ్యక్షులు లాలు కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, ఎస్టీ సెల్ పరిగి మండల అధ్యక్షులు తౌరియా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, డిసిసి కార్యదర్శి పెంటయ్య, కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వెంకట దాస్, నాగవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడాలి



**నల్లగొండ:** డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నల్లగొండ రీజినల్ కో ఆర్డినేటర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పెరిక మధు,సీనియర్ కౌన్సిలర్ పున్నఅంజయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ కౌన్సిలర్స్ సుధాకర్,శంకర్,కిషోర్, ఖలీల్,లింగస్వామి,కృష్ణ,అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి బలమైన ఉద్యమాలు

**పెండింగ్ ప్రాజెక్టులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలి**
**బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు అన్యాయం**
**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**





**నల్లగొండ:** నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చెప్పారు.బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండ పట్టణంలో ఈనెల15న విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి గా నెల్లికంటి సత్యం,సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్ లతోపాటు 45మందిని కౌన్సిల్ సభ్యుగా, 13మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.నల్లగొండ జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిర్ణీత కాలవ్యవధిని, ప్రకటించి అందుకు సరిపడా అధిక నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాని కోరారు.కరువు పీడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడం కోసం ఆనాడు కేసి ఆర్ డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేశారు తప్ప,ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా ప్రాజెక్టు డిపిఆర్ ఆమోదించకుండా,ప్రాజెక్టుకు ఎక్కడినుండి నీరు తెస్తారో దానిపై స్పష్టత లేకుండా చేశారని ఆరోపించారు.తెలంగాణ కు తీవ్ర అన్యాయం చేసి నీటిని తరలించుకుపోయేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టును సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడిత సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యంతో అనారోగ్యలకు గురై ప్రాణాలను ప్రాణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు ప్రాంతంలోని కిష్టాపురం,గట్టుప్పల చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి ప్రాంతాలలో విచ్చలవిడిగా ఫార్మ కంపెనీ నెలకొల్పేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని వాటిని తీవ్రంగా వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.చౌటుప్పల్ ప్రాంతంలోని దివిస్ ఇలాంటి కెమికల్ కంపెనీ ద్వారా వెలువడే కాలుష్యం తో ఆ ప్రాంతం ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని ఆ ప్రాంతంలో ఎక్కడ బోర్ వేసిన కెమికల్ ఆయిల్ తో కూడిన రంగు మారిన కెమికల్ నీరే వస్తుందని ఆరోపించారు. అలాంటి దివిస్ కంపెనీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు.నల్గొండ జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నదని ప్రస్తుత పరిస్థితులలో రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుకు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలో ఆయిల్ ఫామ్ పరిశ్రమలను నెలకొల్పాన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు,ఎస్ సి వర్గీకరణ లాంటి అంశాలను సిపిఐ స్వాగతిస్తుందన్నారు .కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే తమిళనాడు రాష్ట్రం తరహాలో 42 శాతం రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,బొల్గురి నర్సింహా, గురిజ రామచంద్రం,నల్ప రాజు రామలింగయ్య,టి. వెంకటేశ్వర్లు,ప్రజ్యానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కె.ఎస్.రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు..

**మహిళా సంఘాలకు రూ. 58 కోట్ల 24 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ**
**రూ.11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ**
**మహిళా సమాఖ్య సభ్యుల కుటుంబాలకు రూ.12 లక్షల ఇన్సూరెన్స్ పథకాల అందజేత**
**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**
**భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళా సమాఖ్యసభ్యులు**

**పటాన్‌చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తోందని ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.పటాన్ చేరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు మంజూరైన 11కోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చేరు నియోజకవర్గం లో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరమన్నారు. ఒక మహిళ చదువుతోపాటు ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని..ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి తార్కానమని అన్నారు.ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని తన తల్లి ఎప్పుడు చెబుతూ ఉండేదని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు.ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని.. ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం..ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన



ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుందని.. ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే జిఎంఆర్ కొనియాడారు .మృతులకుటుంబాలతో పాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్ చేరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, డిఆర్డిఏ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చేరు డిఎస్పి ప్రభాకర్, ఎంపీడీవోలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్:** అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు వివిధ కళాశాలల్లో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు దృహన్, శివశంకర్ లు అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ ( ఏబీవీపీ ఓయూ) శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యానగర్ ఓయూ ఎంట్రన్స్ వద్ద ఒడిశా రాష్ట్రంలోని బాలేశ్వర్లో సౌమ్యశ్రీ బిషి కి న్యాయం చెయ్యాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒడిశా లో ఎఫ్ఎం కళాశాలలో చదువుతున్న సౌమ్యశ్రీ బిషి అనే ఏబీవీపీ కార్యకర్తను ఆ కళాశాలలో తనకు చదువుచెప్పే శాఖాధ్యక్షుడు తనను లైంగికంగా వేధిస్తూ ఇబ్బంది పెడుతున్నాడని కళాశాల అంతరంగిక కమిటీకి కంప్లైంట్ చేసిన తరుణంలో హెచ్ ఓ డి తో కుమ్మకైన ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు సౌమ్యశ్రీ మనస్తైర్యాన్ని దెబ్బతీసే విధంగా తన క్యారెక్టర్ అస్సాసినేట్ చేసిన తరుణంలో మనస్థాపానికి లోనైన సౌమ్యశ్రీ ఆత్మాహుతికి పాల్పడిన సందర్భంగా ఎక్కడ తనపేరు బద్నాం అవుతుందో అని మొసలి కన్నీరు కారుస్తూ ఎన్ ఎస్ యు ఐ , కాంగ్రెస్ కార్యకర్తలు హుటాహుటిన నిరసన తెలపడం సిగ్గుచేటని అన్నారు.సౌమ్యశ్రీ ఆత్మ శాంతించాలన్నీ తనకు న్యాయం జరగాలన్న ఎన్ ఎస్ యు ఐ నాయకులను అలాగే శాఖాదృక్ష్యుని కటినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి పృథ్వి తేజ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు, యూనివర్సిటీ నాయకులు చిరంజీవి,భాస్కర్,అన్వేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# బిసి రిజర్వేషన్లలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్

**ఈ చారిత్రక ఘట్టంలో నేను భాగస్వామ్యం కావడం నాఅదృష్టం**
**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ ను కామారెడ్డిలో ప్రవేశపెట్టాను**
**బిల్లు చేసిన సమయంలో పీసీసీ అధ్యక్షులుగా పాత్ర పోషించాను**
**అక్టోబరులో హైదరాబాద్లో ఓబీసీ సలహా మండలి సమావేశాలు**
**బెంగుళూరు ఓబీసీ సలహా మండలి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.**



**బెంగళూరు:** మనమెంతో మనకాంత అన్న నినాదాన్ని సమగ్రంగా అమలు చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కలలు కన్న బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నదని, దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కర్ణాటక లో ముఖ్యమంత్రి, ఓబీసీ సలహామండలి చైర్మన్ సిద్దిరామయ్య అధ్యక్షతన జరుగుతున్న ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రసంగించారు. ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొనగా తాను అప్పట్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిసి డిక్లరేషన్ ను ప్రతిపాదించడం జరిగిందని అన్నారు.ఇప్పుడు ప్రభుత్వం వచ్చాక నాకు టీపీసీసీ ఆదక్షులుగా అవకాశం వచ్చిందని అటు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి అగ్రవర్ణ నాయకులు అయినా బిసి రిజర్వేషన్లకు సంపూర్ణ సహకారాన్ని అందించి రిజర్వేషన్లు అన్ని రకాలుగా న్యాయ, చట్ట, రాజకీయ పరంగా ఎక్కడ ఇబ్బందులు కాకుండా అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ లో అగ్రవర్ణ నాయకులు అయినా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లు అంశంలో తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ పై సబికుల చేత హర్షద్వానాలు చేయించారు.ఏఐసీసీ అగ్రనేత భారత్ జొడో యాత్రలో బిసి రోజా6 అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారని అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కమిషన్, బిసి డెడికేషన్ కమిషన్, కులఘనన, అసెంబ్లీలో బిల్లు, గవర్నర్ కు ఆర్డినెన్సును ఇలా అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నారని వివరించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, తాను బిసిల రిజర్వేషన్ల గురించి సైనికులాగా పని చేస్తున్నామని అన్నారు. ఇంతటి విప్లవాత్మక చారిత్రక ఘట్టంలో తనను అగ్రభాగ స్వామ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా బిసి రిజర్వేషన్లు కార్యక్రమంలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలవడం గర్వంగా ఉందని అన్నారు. అక్టోబరు నెలలో ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించనున్నామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్ యాదవ్, మాజీ ఎంపీ లు వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేసే అధికారం మండల శాఖకు లేదు

**ఝాన్సీ రెడ్డి ఒంటెద్దు పోకడలు మానుకోవాలి**
**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ బహిష్కృత నాయకులు**




**తొర్రూరు:** కాంగ్రెస్ పార్టీ నియమావళి ప్రకారం పార్టీ మండల స్థాయి నాయకులను సస్పెండ్ చేసే అధికారం మండల కమిటీకి లేదని కాంగ్రెస్ బహిష్కృత నాయకులు స్పష్టం చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ బహిష్కృత నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని గత కొన్నేళ్లుగా అంకితభావంతో పనిచేశామని , పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశామని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో వేధింపులు ఎదుర్కొని ...పార్టీని వీడకుండా పనిచేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనే సంతోషం లేకుండా తమపై లేనిపోని అబాండాలు వేసి సస్పెండ్ చేస్తున్నట్లు మండల కమిటీ ప్రకటించడం విడ్డూరం అన్నారు. పార్టీ నిబంధనల ప్రకారం తొలుత షోకాజ్ నోటీసు ఇవ్వాలని,దానితో సంతృప్తి చెందకుంటే అప్పుడు ఏదైనా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. పార్టీ నియమావళికి విరుద్ధంగా ఝాన్సీ రెడ్డి సొంత ఎజెండా అమలు చేస్తూ పార్టీ నాయకులను సస్పెండ్ చేసిన తీరు అభ్యంతరకరమన్నారు. మండల మాజీ అధ్యక్షుడు, ఇతర మండల స్థాయి నాయకులను సస్పెండ్ చేసే అధికారం మండల శాఖకు లేదని స్పష్టం చేశారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన తర్వాత ఝాన్సీ రెడ్డి ఒంటెద్దు పోకడలతో పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెడుతుందని తెలిపారు. కష్టకాలంలో పనిచేసిన మాలాంటి నికార్సైన కార్యకర్తలకు అవమానాలే మిగులుతున్నాయని తెలిపారుఝాన్సీ రెడ్డి వెనక ఉన్న నాయకులంతా ఆలీబాబా అరడజన్ దొంగలని,వారిని నమ్మి ప్రాణ సమానులైన కార్యకర్త లను పక్కన పెట్టడం బాధాకరమన్నారు. పార్టీకి వ్యతిరేకంగా తామెక్కడ మాట్లాడలేదని, ఝాన్సీ రెడ్డి వైఖరినే ఎండగట్టామని స్పష్టం చేశారు. తీరు మార్చుకోకపోతే మళ్లీ ఝాన్సీ రెడ్డిని అమెరికా పంపించడం ఖాయమని స్పష్టం చేశారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకోవడానికి మరో ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకుంటామని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, నాయకులు చిట్టి మల్ల మహేష్, బాలు నాయక్, తమ్మడపల్లి సంపత్, దేవరకొండ శ్రీనివాస్, ధర్మారపు మహేందర్, జీనుగ రవీందర్ రెడ్డి, ధర్మారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల అందజేత



**జనగాం:** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరం. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మళ్లీ ప్రారంభించారు లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం ఈ కార్యక్రమానికి బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళా నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే




**హనుమకొండ:** వరంగల్కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో మహిళలను రాజకీయంగా చైతన్యపరచి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా అధినేత్రి ఆలోచన! అధ్యయనం! ఆచరణ!" మహిళా నాయకత్వ శిక్షణ శిబిరం హంటర్ రోడ్డులోని %ఐ% కన్వెన్షన్ సెంటర్ లో ఘనం గా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలోకి వస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, నాయకత్వం చూపే మహిళలకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, ఆచరణలోకి తేవడం ద్వారా సమాజం మెరుగు పడుతుంది. అలాంటి నాయకులను తయారు చేయడం కోసం ఈ శిక్షణ శిబిరం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,యువజన మహిళా కాంగ్రెస్ నాయకురాలు సాగరిక,శ్వేత,మహిళా కాంగ్రెస్ నేతలు, మహిళా మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన విభాగ నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

**మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య**




**పరిగి:** మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు శాంతినగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ఆధ్వర్యం లో తడి పొడి చెత్త పై ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను మున్సిపాలిటీ వాహనంలో వేరువేరుగా వేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, క్లాత్ తో గాని జనపనాలతో చేసిన బ్యాగులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ దశరథం,వార్డు ఆఫీసర్స్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయం





**జనగామ:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం ఎంపీటీసీ పరిధి మన్ పహాడ్,గొల్లపల్లి గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో క్లస్టర్ ఇంచార్జీ ఏ.ల.సుందర్ ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా సమావేశంలో మండల ఇంచార్జీ రాష్ట నాయకులు దరావత్ గాంధీ నాయక్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి ఇప్పటికి 18 నెలలు గడుస్తున్న ఏ పథకాన్ని సరిగ్గా అమలు చేయని ఈ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మార్పు పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ ప్రధాన కార్యదర్శి చింత.రవి,క్లస్టర్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ.మల్లేశం, అధికార ప్రతినిధి సుడిగేల.హనుమంతు,మాజీ ఎంపీపీ కొల్లూరి.సోమయ్య, మాజీ మండల రైతు కో-ఆర్డినేటర్ఇదునూరి.నరసింహారెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆనంతోజు.క్రిష్ణ మూర్తి,డైరెక్టర్ లు జోగు.సోమనర్సయ్య, కుతాటి.నరసింహులు, మండల పార్టీ నాయకులు కోతి.ప్రవీణ్ ,వంగ.అర్జున్, గొడుగు.మల్లికార్జున్, మండల పార్టీ యూత్ అద్యక్షుడు బానోత్.నవీన్ నాయక్,మాజీ సర్పంచ్ బిళ్ల.అంజమ్మ యాదవరెడ్డి, వర్ర.మధు,చింత.సోమయ్య, శీల.తిరుమలేష్, కారుపోతుల.గిరి,బస్వ.వెంకన్న,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షుడు ఏళ్ళబోయిన.గిరి యదవ్, ప్రధాన కార్యదర్శి,తాళ్లపెల్లి. మహేష్,తీగల.సత్యనారాయణ,బట్ట. సైదులు,సీనియర్ నాయకులు మరాఠీ.మల్లేష్, మొలుగురి. యాకయ్య, ఇదునూరి.శేఖర్ రెడ్డి, మొలుగురి. సోమనర్సయ్య, ఓడపెల్లి.రవి, చింత.యాదగిరి, చింత.లక్ష్మయ్య,పరుశరా ములు,తాళ్లపెల్లి.యాదగిరి, మరాఠీ .క్రిష్ణ,బిళ్ళ.యాదవ రెడ్డి, నెల్లుట్ల.రత్నాకర్ రావు, దావుల. వెంకన్న ,దామెర. భిక్షపతి, యాదగిరి,దానం. భిక్షమయ్య, బస్వ.సోమ నర్సయ్య, చింతకింది. నాగయ్య, శ్రీహరి, కోల.సోమయ్య ,వేల్పుల.మల్లయ్య, వెంకీ. ఎల్లయ్య,లక్ష్మయ్య,వర్రే ఏర్రయ్య, తీగల.పరుశరాములు,బట్ట యాదగిరి,యాకయ్య,బట్ట. సైదుల్, యాదగిరి,వేణు, రామగిరి .ఉప్పలయ్య, యువజన నాయకులు గుండె.రమేష్,పరుశ రాములు,చింత.యాకన్న, శేఖర్,ఉపేందర్, ఒడ్డిరాజుల. లక్ష్మణ్, బోడపట్ల నవీన్,మహేష్,నరేందర్, ఉప్పుల.మహేష్,సామ్రాట్ జోగు.కిరణ్, ఓడపల్లి.వెంకటేష్ (టీంకు)ముఖ్య నాయకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

**ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అంకుషాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని. చెట్ల కొమ్మల కత్తిరింపు కారణంగా గురువారం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అగ్రికల్చర్ ప్రశాంత్ నగర్ కాలనీ ఎన్ ఎఫ్ సి నగర్ బొక్కొనిగూడ ఎదులాబాద్ రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు శివారెడ్డి కూడా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ మూడు గంటల నుండి ఐదు గంటల వరకు ఘనపూర్ యన్నంపేట్ ఇండస్ట్రీ ఏరియా లో విద్యుత్ ని నిలిపివేస్తున్నట్టు ఏ ఈ యశ్వంత్ కుమార్ తెలియజేశారు.

# సాయి సన్నిధిలో నేడే వరుణ యాగం



**చింతపల్లి:** చింతపల్లి మండల వ్యాప్తంగా గత నెల రోజులుగా వర్ష సూచనలు లేకపోవడంతో రైతున్నలు విలవిల్లాడుతున్నారు. దేశానికి వెన్నెముక లాంటి రైతు సుఖ సంతోషాలతో ఉన్నప్పుడే దేశం సస్యశ్యామలంగా విలసిల్లుతుందని అందుకోసం మానవమాత్రంగా మనం చేయాల్సిన క్రియలను చేయడం సబబుగా ఉంటుందన్న మంచి ఆలోచనతో చింతపల్లి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో నేడు గురువారం తెల్లవారుజామున నుండి వరుణ యాగం, వరుణ హోమం, వరుణ జపం కార్యక్రమాలు మరియు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఆలయంలో కొలువై ఉన్న బాబా వారికి సహస్రఘటాభిషేకం భక్తులచే అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని పరిసర గ్రామ ప్రజలు, రైతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరుణ యాగాన్ని వీక్షించి, అభిషేకంలో పాల్గొని ఆనందించాలని శ్రీ సాయి సన్నిధి ఛైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు.

# విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**ఇష్టంతో కష్టపడి చదవాలి**
**ఆకతాయిల వేధింపులను గుర్తించి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.**
**స్వీయరక్షణ మెళుకువలు నేర్చుకోవాలి**
**చిన్న చిన్న సమస్యలకు భయపడి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయొద్దు**
**సమాజ అభ్యున్నతికి బాలికల చదువు ఎంతో దోహదం**
**సోషల్ మీడియా ప్రభావానికి, ఇంటర్నెట్ స్నేహానికి గురికావద్దు**
**సూర్యాపేట ఎస్పీ కె.నరసింహ:**




**సూర్యాపేట:** పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహా ముఖ్యఅతిథిగా హాజరై మీకు బరోసా కల్పించడానికి వచ్చాం అంటూ బాలికలకు సామాజిక అంశాలు, చదువుల ప్రాముఖ్యత, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం, ఆకర్షణల, బాలికలకు దృఢ సంకల్పం, మానసిక ధైర్యం, వేధింపులపై పిర్యాదు చేయడం, సమస్యలను ఉపాధ్యాయులకు తెలియజేయడం అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ బాలికలు మానసిక సంకల్పము, మానసిక దృఢత్వం, మానసిక ధైర్యము కలిగి ఎలాంటి సందర్భాలనైనా ఎదుర్కొని నిలబడాలి అన్నారు. ఎవరైనా వ్యక్తులు బాలికలను, విద్యార్థులను తాకుతున్నట్లయితే అది ప్రేమగా తాకుతున్నారా, చెడు ఉద్దేశ్యంతో తాకుతున్నారా, శరీరభాగాలు వత్తిడికి గురి చేస్తున్నారా అనేది బాలికలు, విద్యార్థినిలు గుర్తించాలి, ఇలాంటి సందర్భాలలో ఎలాంటి భయాందోళనకు గురి అవ్వకుండా మన తల్లిదండ్రులకు గాని మన ఉపాధ్యాయులకు గాని విషయాన్ని తెలియచేయాలి. అసాధారణ పరిస్థితుల్లో బాలికలకు, మహిళలకు వ్యక్తిగత మానసిక ధైర్యం చాలా విలువైనవి అన్నారు. వేధింపులపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని డయల్ 100, షిటీమ్స్ 8712686056 కు పిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. బాలికల మహిళల రక్షణలో శాఖ నిరంతరంగా పని చేస్తుందని అన్నారు. మహిళల రక్షణకు నూతన చట్టాలు రూపొందించబడి బలోపేతం చేయబడ్డాయని అన్నారు. నిత్యజీవితంలో బాలికలు ఎక్కడో ఒక చోట వేధింపులకు గురి అవుతూనే ఉన్నారు ఇలాంటి వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేస్తేనే మనం రూపుమాపగలం అన్నారు. ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయవద్దు అని కోరారు. విద్యార్థిని లకు ఆకతాయిల నుండి ప్రేమ అంటూ ఇబ్బందులు వస్తాయి, సమస్యలు సృష్టిస్తారు వీటి వల్ల దృష్టి మరలకుండా దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు కృషి చేయాలి క్రమశిక్షణతో చదువుకోవాలి అన్నారు. సమస్యలకు కుంగిపోకుండా దృడ సంకల్పంతో లక్ష్యాలను సాధించడానికి ముందుకుసాగాలి, ఉన్నతన స్థానం సాధించాలి అన్నారు. ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టా లాంటి సోషల్ మీడియాలో బాలికలు వ్యక్తిగత సమాచారం ఫోటోలు పెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతాయని వీటిని పరిచయస్తులో, అపరిచితులో మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడతారని తెలిపారు. మహిళా పోలీసు సిబ్బంది గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు.. పోలీస్ కళాబృందం సభ్యులు సోషల్ మీడియా ప్రభావం, వేదింపులు నిర్మూలించడం పై సాంస్కృతిక, జానపద పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎంఈవో దారా సింగ్, ఎస్ ఐ శ్రీకాంత్, పాటశాల హెడ్ మాస్టర్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# ఆధార్ మెగా క్యాంపు తేదీలను పొడిగించాలి



**భద్రాచలం:** భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న మెగా ఆధార్ కార్డు క్యాంపు తేదీలను పొడిగించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన తెలిపిన ప్రకారం, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కేంద్రంగా ఏర్పాటు చేసిన మెగా ఆధార్ క్యాంపులో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారాన్ని కోరుతున్నారు. అయితే భారీగా ప్రజలు రావడం వల్ల ఇంకా అనేకమందికి ఆధార్ సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డులో పేరు మార్పులు, జన్మతేది సవరణ, చిరునామా మార్పులు, పిల్లలకు కొత్త ఆధార్ జారీ వంటి సమస్యల పరిష్కారం కోసం క్యాంపుకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆధార్ అప్డేట్ కోసం వచ్చినవారిలో చాలామందికి అవసరమైన ఇతర రెవెన్యూ సర్టిఫికెట్లు లేకపోవడంతో తిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధార్ మెగా క్యాంపు తేదీలను కనీసం మూడు రోజులు పొడిగించాలి అని గడ్డం స్వామి కోరారు. అలాగే, క్యాంపును ముగించకుండా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఆధార్ సేవా కేంద్రంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు సైన్స్,గణితం అంటే భయం తొలగాలి




**కల్వకుర్తి :** మండల పరిధిలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్సు మరియు శాస్త్రీయత అలాగే గణితంలో మెలకువలు అనే అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు అవగాహన కల్పించారు. సులువుగా గణితం చేయడం గణితం అంటే భయం పోగొట్టడం తదితర అంశాలను కూలంకషంగా తగిన ఉదాహరణలతో వివరించి విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ కోయ వెంకటేశ్వర రావు మరియు గణిత నిపుణులు చంద్రయ్య నల్లగొండ జిల్లా జీవీ సభ్యులు కరీం,జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్ కార్యదర్శి నెహ్రు ప్రసాద్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు. గ్రామ పెద్దలు తలుసాని కిషోర్ సమకూర్చిన గణితం సులువుగా రావడానికి క్యాలిక్యులేటర్ గేమ్స్ అనే పుస్తకాలను 200 విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత,శ్రీనివాసులు, శ్యామల దేవి, ఆనంద రెడ్డి, నారాయణ గౌడ్, నరసింహ , పాండు ,యాదయ్య గౌడ్ నరసింహ గౌడ్ మన్సూర్, ప్రభావతి ,మహేష్, జైపాల్ ,దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్ టీ20 రేటింగ్స్‌ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు.విరాట్ కెరీర్‌లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్‌లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మురీడు ఫార్మాట్‌లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్‌తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్‌లో 125 టీ20 మ్యాచ్‌ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (765 రేటింగ్స్) 9న ప్లేస్‌ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.

# జడేజా బ్యాటింగ్ అద్భుతం: చతేశ్వర్ పుజారా



లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ పోరాడినా 22 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఈ ఓటమి తర్వాత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాటింగ్ గురించి అంతటా చర్చ జరుగుతోంది. స్టార్ ఆల్ రౌండర్ జడేజా మూడో టెస్టు మ్యాచ్‌లోని 2 ఇన్నింగ్స్‌లలో అర్ధ సెంచరీలు సాధించాడు. కానీ కీలకమైన చివరి నిమిషాలలో భారీ షాట్లు ఆడటానికి ఆసక్తి చూపలేదు. దీనిపై మాజీ కోచ్ అనిల్ కుంబ్లే, మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు జడేజా ఆటతీరుపై ప్రశ్నించారు. జడేజా కొంచెం రిస్క్ తీసుకోకూడదా అని ప్రశ్నలు లేవనెత్తారు. హీరోచితంగా పోరాడినా మనకు అనుకూల ఫలితం రాకపోవడంతో జడేజాపై విమర్శలు, ప్రశ్నలకు చతేశ్వర్ పుజారా సమాధానం ఇచ్చాడు. జడేజా తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు.పిచ్ పరిస్థితి, మ్యాచ్ లో భారత కండీషన్ బట్టి జడేజా ఎలా బ్యాటింగ్ చేశాడని స్పష్టం చేశాడు. ఆ సమయంలో పరిస్థితికి తగ్గట్లుగా ఆడినా, జడేజా వేగంగా ఆడలేకపోయాడు. అసలే బంతి మెత్తబడింది. పిచ్ కూడా నెమ్మదిగా ఉంది. పైగా, అతనితో మరో ఎండ్ లో టెయిలెండర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో, తక్కువ టార్గెట్ కావడంతో ఇంగ్లాండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ బ్యాటింగ్ చేశాడు. వీలు చిక్కినప్పుడు ఓవర్ కు ఓసారి స్ట్రైక్ రొటేట్ చేస్తూ బౌలర్లు తక్కువ బంతులు స్ట్రైకింగ్ తీసుకునేలా బ్యాటింగ్ ఆడాడు. అవకాశం వచ్చినప్పుడు వేగంగా ఆడాలని జడేజా భావించి ఉంటాడు. అతను పరిస్థితులను అర్థం చేసుకుని తెలివిగా బ్యాటింగ్ చేశాడని' అన్నారు.మిడాఫ్, కవర్స్ మధ్య ఖచ్చితంగా ఎక్కువ స్పేస్ ఉందని, ఆ వైపు జడేజా బంతిని తరలించాలని చూసే ఛాన్స్ ఉందని పుజారా అంగీకరించాడు. వాస్తవానికి ఇంగ్లాండ్ బౌలర్లు ఆ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దానివల్ల జడేజాకు ఆ దిశగా ఆ షాట్ ఆడటానికి వీలు కాలేదని అన్నాడు. బంతి మెత్తబడినప్పుడు అలా ఆడటం కూడా ఈజీ కాదు. జడేజా టెక్నిక్ ఇప్పుడు గతంలో కంటే మెరుగైంది. అతను ఇప్పుడు స్పిన్‌ను మాత్రమే కాకుండా, ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని బ్యాటింగ్ చేస్తున్నాడని జడేజాపై ప్రశంసలు కురిపించాడు.రవీంద్ర జడేజా తాజాగా టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 109 సగటుతో ఏకంగా 327 పరుగులు చేశాడు. జడేజా వరుసగా 4 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో హాఫ్ సెంచరీలు చేశాడు. తన కెరీర్‌లోనే బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడని ఇది నిరూపిస్తుంది. అది కూడా ఇంగ్లాండ్ గడ్డమీద స్టార్ బ్యాటర్లకు మాత్రమే సాధ్యమయ్యే రికార్డు ఇదిసిరీస్‌లో చివరి టెస్ట్ మాంచెస్టర్ వేదికగా రవీంద్ర జడేజా నుండి మరో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనను భారత అభిమానులు ఆశిస్తున్నారు. స్టార్ బ్యాటర్లతో పోటీ పడి ఆల్ రౌండర్ జడేజా పరుగులు సాధిస్తున్నాడు.




# రోహిత్, కోహ్లీ ఉంటే మూడో టెస్టులో ఇండియా గెలిచేదేమో!

- బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యా

దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత యువ టీమిండియా.. తొలిసారిగా ఇంగ్లాండ్ పర్యటన చేస్తూ, ఆకట్టుకుంటుంది. ఐదు టెస్టుల సిరీస్ లో తొలి మూడు మ్యాచ్ లు ముగిసేసరికి 1-2తో వెనుకంజలో నిలిచినా, ఇప్పటివరకు జరిగిన ఈ టెస్టుల్లో మన టీమే పైచేయి సాధించింది. మ్యాచ్ లో చాలా భాగం వరకు ఆధిపత్యం ప్రదర్శించింది. ఇక మూడో టెస్టులో అనుభవం లేక పోవడం వల్ల టీమిండియాకు ఓటమి పాలైందని పేర్కొంటున్నారు చాలామంది. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ ఉంటే కథ వేరుగా ఉండేదని, ఈ మ్యాచ్ లో కచ్చితంగా విజయం సాధించేవారమని భారత అభిమానులు చర్చ జరుపుతున్నారు. తాజాగా దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యానించారు. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ పై ప్రకటన చేశారు. మూడో టెస్టులో ఈ దిగ్గజాలు ఉంటే బాగుండేదని, కచ్చితంగా గెలిచే వారమనే వ్యాఖ్యలతో శుక్లా ఏకీభవించారు. అయితే వారి రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల బీసీసీఐ పాత్ర ఏమీ లేదని పునరుద్ఘాటించారు. రిటైర్మెంట్ అనేది సొంత నిర్ణయమని, దీనిపై బోర్డు కలగ జేసుకోలేదని పేర్కొన్నారు. ఏ ఆటగాడిని కూడా రిటైరవ్వాలని బోర్డు ఆదేశించ జాలబోదని తెలిపారు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచాక రోకో ద్వయం.. పొట్టి ఫార్మాట్ కు టాటా చెప్పారు. అలాగే ఈ ఏడాది ఆస్ట్రేలియా పర్యటన తర్వాత సడెన్ గా ముందు రోహిత్, ఆ తర్వాత కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. అయితే వన్డేలకు మాత్రం అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఈ దిగ్గజాలు వన్డేలకు అందుబాటులో ఉండటం మంచి పరిణామమని శుక్లా పేర్కొన్నారు. ఇక ఈ పర్యటనకి ముందు జట్టులో తన స్థానంపై ఎదురైన ప్రశ్నలకు గిల్ అద్భుతంగా సమాధామనిచ్చాడని శుక్లా పేర్కొన్నారు. ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలతో సిరీస్ లో టాప్ స్కోరర్ గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆటగాడిగానే కాకుండా కెప్టెన్ గా కూడా గిల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించారు. ఇక ఈ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన గిల్.. ఇంగ్లాండ్ లో ఒక సిరీస్ లో అత్యధిక రన్స్ చేసిన భారత బ్యాటర్ గా రికార్డులకెక్కాడు. మరోవైపు నాలుగో టెస్టులో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని మాజీ కోచ్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. నాలుగో టెస్టుకు ఇంకా వారం రోజులకుపైగా వ్యవధి ఉండటంతో బుమ్రాను ఆడిస్తే బాగుంటుందని, బుమ్రా లేకపోతే, జట్టు ఓడిపోయే ప్రమాదముందని తెలిపాడు. నాలుగో టెస్టులో భారత్ ఓడితే సిరీస్ ఫలితం తేలి పోతుందని, అందుకే బుమ్రాను ఆడించాలని సూచించాడు.

# షోయబ్ బషీర్ స్థానంలో జట్టులోకి వెటరన్ లియామ్ డాసన్

ఇండియాతో మాంచెస్టర్ తో ఈనెల 23 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్టుకు సంబంధించి ఇంగ్లాండ్ కీలక మార్పు చేసింది. గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో వెటరన్ లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. మూడో రోజు రిషభ్ పంత్ కొట్టిన బంతిని అందుకునే ప్రయత్నంలో బషీర్ గాయపడిన సంగతి తెలిసిందే. అతని ఎడమ చేతి చిటికెన వేలు విరగడంతో సర్జరీ చేయనున్నారు. దీంతో మిగతా రెండు టెస్టులకు తనను జట్టు నుంచి తప్పించారు. ఆ స్థానంలో డాసన్ ని ఎంపిక చేశారు. నిజానికి బషీర్ స్థానంలో రెహాన్ అహ్మద్, జాక్ లీచ్, టామ్ హార్ట్ లీ పోటీ పడినా, కౌంటీల్లో చాలా అనుభవం ఉన్న డాసన్ కే ఇంగ్లాండ్ ఓటేసింది. తను చివరిసారిగా 2017లో సౌతాఫ్రికాపై టెస్టు ఆడాడు. అయితే ఇప్పటివరకు తను మూడు టెస్టులు ఆడగా, కేవలం ఏడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. అయితే దేశవాళీల్లో అతను నిలకడగా రాణిస్తుండటంతో, తిరిగి రీ ఎంట్రీ దక్కింది. నిజానికి లెఫార్మ్ స్పిన్నరైన డాసన్.. వికెట్ కు వికెట్ అక్యూరెట్ గా బౌలింగ్ చేయగలడు. ఇక అతడికి బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉంది. 35 ఏళ్ల డాసన్ ఇప్పటివరకు 212 మ్యాచ్ లు ఆడగా, 371 వికెట్లు తీశాడు. సగటు 31.5 కావడం విశేషం. ఇక బ్యాటింగ్ లో 35కి పైగా సగటుతో 56 ఫిఫ్టీలు, 18 సెంచరీలు కూడా చేశాడు. నాలుగో టెస్టులో డాసన్ ఆడినట్లయితే ఇంగ్లాండ్ లోయర్ ఆర్డర్ మరింత పటిష్టమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు మూడో టెస్టు మూడో రోజు గాయపడినప్పటికీ, అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో బషీర్ తన ఉనికిని చాటుకున్నాడు. ముఖ్యంగా బ్యాటింగ్ లో రెండు పరుగులు చేసిన బషీర్.. బౌలింగ్ లో మాత్రం కీలక వికెట్ ను సాధించాడు. పదో వికెట్ అయిన మహ్మద్ సిరాజ్ ను ఔట్ చేయడంలో ఇంగ్లాండ్ పేసర్లు చేతులెత్తేస్తే, బషీర్ మాత్రం అతడిని ఔట్ చేసి, జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. ఎడమ చేతికి కట్టుతోనే తను బ్యాటింగ్, బౌలింగ్ చేయడం విశేషం. మరోవైపు దేశవాళీల్లో నిలకడగా రాణించడంతోనే డాసన్ ని జట్టులోకి తీసుకున్నట్లు ఇంగ్లాండ్ సెలెక్టర్ ల్యూక్ రైట్ స్పష్టం చేశాడు. హాంప్ షైర్ తరపున తను అద్భుతంగా రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశాడు. ఇక గతనెలలో వెస్టిండీస్ తో జరిగిన టీ20 సిరీస్ లోనూ డాసన్ ఆడాడు. ఈ సిరీస్ లో ఐదు వికెట్లు తీసి ఉమ్మడి అత్యుత్తమ బౌలర్ గా నిలిచాడు. ఇలాంటి ప్రదర్శనే నాలుగో టెస్టులో కొనసాగించాలని తను భావిస్తున్నాడు. నాలుగో టెస్టుకు ఇంగ్లాండ్ స్క్వాడ్: బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హేరీ బ్రూక్, బ్రైడెన్ కార్స్, జాక్ క్రాలీ, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.



# బ్రిటన్ కింగ్‌తో టీమ్ఇండియా ఫొటోషూట్



టీమ్ఇండియా పురుషుల, మహిళల క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాయి. పురుషుల జట్టు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతుండగా, మహిళల టీమ్ ఆతిథ్య జట్టుతో వైట్ బాల్ సిరీస్‌లో తలపడుతోంది. అయితే ఈ గ్యాప్‌లో పురుష, మహిళల జట్లు మంగళవారం లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్ %×××%ను మర్యాదపూర్వకంగా కలిశాయి.ఆయనతో కలిసి రెండు జట్లు, మేనేజ్‌మెంట్ ఫొటో దిగారు. ఈ ఫ్రేమ్‌లో ఆటగాళ్లతోపాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రాజీవ్ శుక్లా ఉన్నారు. అనంతరం కింగ్ చార్లెస్ ప్లేయర్లతో సరదాగా కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కాగా పురుషుల పర్యటనలో ఇప్పటికే మూడు టెస్టులు పూర్తయ్యాయి. తొలి, మూడో మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ నెగ్గగా, ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ఇండియా విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది. ఈ సిరీస్‌లో టీమ్ఇండియా సజీవంగా ఉండాలంటే నాలుగో టెస్టు నెగ్గాల్సిందే. అప్పుడే భారత్ సిరీస్‌పై ఆశలతో ఐదో టెస్టుకు వెళ్తుంది. ఇక హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్యాటింగ్ అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్‌లో విఫలమై మ్యాచ్ ఓడింది. తాజాగా లార్డ్స్ టెస్టులో సూపర్‌గా ఆడింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసినప్పటికీ ఓటమి ఎదురైంది. 193 పరుగుల ఛేదనలో జడేజా (61) పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు!మహిళల క్రికెట్ జట్టు అదరగొట్టింది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ దక్కించుకుంది. ఈ సిరీస్‌ను భారత్ మహిళల 3-2తో విజయం సాధించారు.

# విద్యా వ్యవస్థను మార్చిన సినిమా..


## ప్రభుత్వాల్లో కదలిక





సినిమా ఇండస్ట్రీ సమాజంలో ఎంతో కొంత మార్పును తీసుకు వస్తుంది. హీరోల పాత్రల ప్రభావం యూత్ పై ఎక్కువగా ఉంటుంది. చాలా మంది కుర్రాళ్లు సినిమాల్లోని హీరోల పాత్రలను ఆదర్శంగా తీసుకుని మంచి పనులు లేదా చెడు పనులు చేయడం మనం చూస్తూ ఉంటాం. అయితే ప్రభుత్వాలు, వ్యవస్థలు సినిమాలను ఆదర్శంగా తీసుకోవడం ఎక్కడా జరగలేదు. సినిమాల్లో వచ్చే సన్నివేశాలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్న సందర్భం ఎక్కడా లేదు. అయితే గత ఏడాది చివర్లో వచ్చిన ఒక మలయాళ సినిమా మొత్తం ప్రభుత్వ విధానాలను మార్చేస్తుంది. వందల ఏళ్లుగా ఉన్న విద్యా వ్యవస్థ తీరును మార్చేసింది. మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' అనే సినిమా పాఠశాల విద్య గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలా ఉంటారు అనే విషయాన్ని చూపిస్తూ సినిమా కథ సాగుతుంది. నలుగురు అల్లరి పిల్లల గురించి ఈ సినిమా కథ. వారిని సక్రమమైన మార్గంలో పెట్టే కథాంశంతో ఆ సినిమా సాగింది. శ్రీకుట్టన్ హీరోగా నటించిన ఈ సినిమాకు వినేష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు. పీఎస్ జయహరి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో బ్యాక్ బెంచ్ సిస్టంను తొలగించాలని చక్కని స్క్రీన్‌ప్లేతో చెప్పడం జరిగింది. బ్యాక్ బెంచ్‌ల్లో ఉన్న విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చూపించడం లేదు. బ్యాక్ బెంచర్స్ అంటే చదువురాని వారు అనే అభిప్రాయం పడిపోయింది. ఆ విషయాన్ని హైలైట్‌గా చేస్తూ ఆ సినిమాను చేయడం జరిగింది. గత ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన స్థానార్థి శ్రీకుట్టన్ సినిమా కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేలా చేసింది. క్లాస్ రూంలో బెంచ్‌లు ఇకపై యూ ఆకారంలో ఉండేలా నిర్ణయం తీసుకుంది. బ్యాక్ బెంచ్ అనేది లేకుండా స్కూల్స్ ని అన్ని క్లాస్‌ల్లో బెంచ్‌ల ఏర్పాటును కేరళ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇప్పటికే చాలా స్కూల్స్ లో బ్యాక్ బెంచ్ లు లేకుండా చేసింది. కేరళలో ఇలాంటి విద్యా వ్యవస్థ మార్పులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. అయితే ఇప్పుడు ఈ మార్పు తెలుగు రాష్ట్రాల్లోనూ వచ్చే అవకాశం కనిపిస్తుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన గొప్ప నిర్ణయం తీసుకుని బ్యాక్ బెంచ్‌లు లేకుండా చేశారు. ఇటీవల కలెక్టర్ దాసరి హరి చందన సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా పలు రకాల సూచనలు స్కూల్ ప్రిన్స్‌పల్‌కి ఆమె చేశారు. అందులో ప్రధానంగా క్లాస్‌లోని బెంచ్‌లు ఒకదాని వెనుక ఒకటి కాకుండా సమాంతరంగా టీచర్‌కి అన్ని సమ దూరంలో ఉండేవిధంగా ప్లాన్ చేశారు. ఈ వ్యవస్థ వల్ల పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, బ్యాక్ బెంచర్స్ అనే ఆలోచన తగ్గుతుందని, ముందు బెంచ్ పిల్లలతో సమానంగా తాము ఉన్నామని వారు అనుకుంటారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి విద్యాలో ముందుకు సాగుతారని విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని స్కూల్స్‌లోనూ ఈ బ్యాక్ బెంచ్ అనేది లేకుండా చేయాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


# 'వార్ 2' కొత్త పోస్టర్ షేర్ చేసిన తారక్




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ 'వార్ 2'. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కి ఇది సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే.

ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనున్నారు. తారక్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఈ సినిమా విడుదలకు ఇంకా 30 రోజులే ఉందని తెలుపుతూ.. చిత్రం బృందం కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది. తాజాగా ఈ పోస్టర్‌ను 'ఎక్స్' వేదికగా తారక్ షేర్ చేశారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన కియారా-సిద్ధార్థ్



బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా, నటి కియారా అద్వాణీలకు తల్లిదండ్రులుగా ప్రమోషన్ వచ్చింది. కియారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ జంట సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ముంబై రిలియన్స్ ఆస్పత్రిలో కియారా ప్రసవించింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీలు, అభిమానులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు 2025 ఫిబ్రవరిలో ఈ జంట ప్రకటించారు. 2021లో విడుదలైన 'షేర్షా' అనే చిత్రంలో సిద్ధార్థ్, కియారా కలిసి నటించారు. ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయమే ప్రేమకు, ఆ తర్వాత పెళ్లికి దారి తీసింది.'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో కియారా తన ప్రేమ కథను పంచుకుంది. ఇటలీలో సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని తెలిపింది. దీంతో 2023, ఫిబ్రవరి 7న వీరి వివాహం జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే.. కియారా త్వరలో ఎన్టిఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న 'వార్-2' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. సిద్ధార్థ్, జాన్వీ కపూర్‌తో కలిసి 'పరమ్ సుందరి' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు అరునాబ్ కుమార్ దర్శకత్వంలో 'వివాన్: ది ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లో సిద్ధార్థ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు.

# ఆకాశవాణితో పాన్ ఇండియా స్టార్!



'కాంతార'తో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి తనని తానే పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించుకున్నాడు. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన ఆసినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. స్వీయా దర్శకత్వంలో తెరకెక్కించి తొలి సినిమాతోనే టాలీవుడ్ లో పెద్ద స్టార్గా ఎదిగాడు. ఇప్పుడతడితో బడా నిర్మాణ సంస్థలే సినిమాలు నిర్మిస్తున్నాయి. కాంతార చాప్టర్ వన్‌కోసం హొంబలే ఫిల్మ్స్ 200 కోట్లు ఖర్చు చేస్తుందంటే రిషబ్ శెట్టిని వాళ్లెంతగా నమ్మారు ? అన్నది అద్దం పడుతుంది. అలాగే హనుమాన్‌సీక్వెల్ గా రూపొందుతున్న జైహనుమాన్‌లో నటిస్తున్నాడు. ఎంతో మంది నటులు ఉన్న ప్రశాంత్ వర్మ ఏరి కోరి మరీ రిషబెట్ శెట్టిని తీసుకున్నాడు. అలాగే బాలీవుడ్ లో ఛత్రపతి శివాజీ మహరాజ్ స్టోరీని రిషబ్ శెట్టి తెరకెక్కిస్తున్నాడు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతున్నాయంటే? కేవలం అతడిలో ఉన్న ప్రతిభతోనే అన్నది సుస్పష్టం. స్టోరీలు..పాత్రల పరంగా రిషబ్ శెట్టి థింకింగ్ ప్రోసస్ యూనిక్ గా ఉంటుంది.రొటీన్ సినిమాలు...రెగ్యులర్ కమర్శియల్ చిత్రాలకు భిన్నంగా ప్రయత్నించం అతడు ప్రత్యేకత. అందుకే అతడిని నమ్మి నిర్మాతలు వందల కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. సాధారణంగా పెద్ద స్టార్ అయితే తప్ప ఇంత మొత్తంలో ఇన్వెస్ట్ చేయరు. కానీ రిషబ్ శెట్టి మల్టీ ట్యాలెంటెడ్ పర్సనాల్టీ. నటనతో పాటు డైరెక్షన్ చేస్తాడు. సొంతంగా కథల్ని తానే రాసుకుంటాడు. ఇలాంటి క్వాలిటీలు ఉన్న రేర్ ఆర్టిస్ట్ కావడంతో నిర్మాతలు నమ్మకంగా ముందుకెళ్తున్నారు.

# వీరమల్లు.. క్రిష్ కూడా బిజీబిజీగా..

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి గురించి అందరికీ తెలిసిందే. తన మేకింగ్ అండ్ టేకింగ్ తో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఘాటీ మూవీతో బిజీగా ఉన్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. అయితే దాని కన్నా ముందు క్రిష్ దర్శకత్వం వహించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించారు. భారీ బడ్జెట్ తో ఏఎం రత్నం దర్శకత్వం వహించిన ఆ చిత్రం.. ఇప్పుడు జులై 24న రిలీజ్ కానుంది. ఐదేళ్ల పాటు సెట్స్ పై ఉన్న ఆ మూవీ.. థియేటర్స్ లో మరో ఎనిమిది రోజుల్లో సందడి చేయనుంది. దీంతో ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. అయితే క్రిష్.. వీరమల్లు మూవీకి ముందు దర్శకుడిగా వ్యవహరించారు. మూడేళ్ల పాటు పనిచేశారు. షూటింగ్ ను చాలా వరకు కంప్లీట్ చేశారు. స్క్రిప్ట్ ను సినిమా రూపంలో మార్చారు. ఆ తర్వాత అనూహ్యంగా ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు క్రిష్. దీంతో జ్యోతి కృష్ణ ఆ బాధ్యతలు తీసుకుని సినిమాను కంప్లీట్ చేశారు. కానీ క్రిష్ ను మాత్రం ఎవరూ మర్చిపోరు. సినిమాకు సంబంధించిన పూర్తి అవగాహన ఆయనకు ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఎందుకంటే 75 శాతం చిత్రీకరణ పూర్తి చేశారని టాక్ ఉంది.అయితే ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ టైమ్ లో ఆయన కనపడకపోవడంతో సినీ ప్రియులు, అభిమానులు ఫీల్ అవుతున్నారు. ఒక్కటంటే ఒక్క ఈవెంట్ లో కూడా సందడి చేయకపోవడంతో పెద్ద లోటుగా భావిస్తున్నారు. కనీసం ఒక్క ఇంటర్వ్యూ అయినా ఇస్తారని ఆశించినా.. అది కూడా లేదని నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. కానీ ప్రమోషన్స్ కు వచ్చినా రాకపోయినా కష్టాన్ని ఎప్పుడూ మర్చిపోమని అంటున్నారు. అదే సమయంలో క్రిష్ కు ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనే అంత టైమ్ లేదని మరికొందరు చెబుతున్నారు. ఎందుకంటే ఆయన తెరకెక్కిస్తున్న ఘాటీ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో కొత్త డేట్ ప్రకటించలేదు. దీంతో వాటిని దగ్గరుండి పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. అందుకే వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనడం లేదని సమాచారం.




# దిష్టి తగిలేలా మెగా కపుల్

టాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్స్‌లో మెగా హీరో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠి దంపతులు ఉంటారు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ 2023లో ఇటలీలోని టస్కానీలో వివాహం చేసుకున్నారు. మెగా ఫ్యామిలీ తో పాటు సన్నిహితలు, స్నేహితులు ఈ వివాహానికి హాజరు అయ్యారు. పెళ్లి తంతు వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరిద్దరు కలిసి ఉన్న ప్రతి ఫోటో నెట్టింట వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ మధ్య కాలంలో వరుణ్-లావణ్య త్రిపాఠి కలిసి ఉన్న పోటో సోషల్ మీడియా ద్వారా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వరుణ్-లావణ్యల కొత్త ఫోటో సోషల్ మీడియా ద్వారా వచ్చింది. ఎప్పటిలాగే ఈ ఫోటోకు నెటిజన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేసుకుంటూ లైక్ చేస్తున్నారు. మరికొందరు ఈ ఫోటోలో ఇద్దరు చాలా బాగున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. లావణ్య త్రిపాఠి ప్రస్తుతం గర్భంతో ఉన్న విషయం తెల్సిందే. మే నెలలో వీరు తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దాంతో అతి త్వరలోనే మెగా ఫ్యామిలీ ఇంట కొత్త మెంబర్ యాడ్ కాబోతున్నాడు. లావణ్య గర్భవతిగా ఉన్న ఈ సమయంలో మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలో వీరిద్దరినీ చూస్తే ఎవరి దిష్టి అయినా తగిలేలా ఉందని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మృతి



టాలీవుడ్ హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో నిన్న రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. దీంతో రవితేజ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ విషయం తెలిసిన టాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రవితేజ సన్నిహితులు, ఇతర నటులు ఉదయాన్నే ఆయన ఇంటికి చేరుకుని రాజగోపాల్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com